



# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 209 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | మంగళవారం 27 ఆగష్టు 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 209 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 27 TUESDAY AUGUST 2024 | PAGES : 8 | Rs :2-00


## కుప్పకూలిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం..



న్యూఢిల్లీ : మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లాలోని కోటలో మరాఠా రాజు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం సోమవారం (ఆగస్టు 26) కూలిపోయింది. ఈ విగ్రహాన్ని గతేడాది ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. మల్వాన్‌లోని రాజ్‌కోట్ కోట వద్ద మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో 35 అడుగుల విగ్రహం కూలిపోయినట్లు తెలుస్తోంది. కూలిపోవడానికి గల కారణం ఇంకా తెలియరాలేదని ఓ అధికారి తెలిపారు. నిపుణులు ఖచ్చితమైన కారణాన్ని నిర్ధారిస్తారని పేర్కొన్నారు. అయితే జిల్లాలో గత రెండు మూడు రోజులుగా భారీ వర్షాలు, ఈదురు గాలులు పడుతున్నాయని అధికారి వివరించారు. పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగం ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. నేవీ డే సందర్భంగా గతేడాది డిసెంబర్ 4న ప్రధాని మోదీ ఈ విగ్రహాన్ని ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఎన్సీపీ (ఎస్పీ) రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ మంత్రి జయంత్ పాటిల్ విగ్రహం కుప్పకూలడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వమే సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఇలా జరిగిందన్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. పనుల నాణ్యతపై ప్రభుత్వం పెద్దగా దృష్టి పెట్టలేదని విమర్శించారు. కేవలం ఒక కార్యక్రమం నిర్వహించడంపైనే దృష్టి సారించిందని మండిపడ్డారు. ఈ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించిన మహారాష్ట్ర ప్రభుత్వం కొత్త టెండర్లు మాత్రమే జారీ చేసి కమీషన్లు తీసుకుందని ఆరోపించారు. శివసేన (యుబిటి) ఎమ్మెల్యే వైభవ్ నాయక్ కూడా రాష్ట్ర ప్రభుత్వం పనిలో నాణ్యత లేనిదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించవచ్చని పేర్కొన్నారు. విగ్రహం నిర్మాణం, ఏర్పాటుకు బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మహారాష్ట్ర మంత్రి దీపక్ కేసర్కర్ స్పందించారు. ఈ సంఘటనకు సంబంధించిన అన్ని వివరాలు తన వద్ద లేవన్నారు.

## లద్దాఖ్‌లో 5 కొత్త జిల్లాలు.. అమిత్ షా కీలక ప్రకటన



దిల్లీ: కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌కు సంబంధించి కేంద్రం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ కొత్తగా ఐదు జిల్లాలను ఏర్పాటుచేయనుంది. ఈమేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించారు. "అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన లద్దాఖ్‌ను నిర్మించాలనే ప్రధాని మోదీ సంకల్పంలో భాగంగా ఈ కేంద్ర పాలిత ప్రాంతంలో ఐదు కొత్త జిల్లాలను ఏర్పాటుచేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్ణయించింది. కొత్తగా ఏర్పాటు చేయబోయే జన్‌స్కర్, ద్రాస్, షామ్, నుబ్రా, చాంగ్‌థాంగ్ జిల్లాలతో ప్రభుత్వ పాలన మరింత పటిష్టమవుతుంది. ప్రతీ ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందుతాయి. లద్దాఖ్ ప్రజలకు అవకాశాలను సమృద్ధిగా అందించేందుకు మా ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది" అని అమిత్ షా రాసుకొచ్చారు. తాజా నిర్ణయంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించారు. "లద్దాఖ్ ప్రజల శ్రేయస్సు, మెరుగైన పాలనకు ఇదో ముందడుగు. కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు అవకాశాలు, సేవలు మరింత చేరువవుతాయి" అని మోదీ హర్షం వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలకు అభినందనలు తెలియజేశారు. 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించిన సంగతి తెలిసిందే. శాసనసభ లేని కేంద్రపాలిత ప్రాంతంగా లద్దాఖ్ .. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పాలనా నియంత్రణలో ఉంటుంది. ప్రస్తుతం అక్కడ లేహ్, కార్గిల్ రెండు జిల్లాలు ఉన్నాయి. తాజా నిర్ణయంతో ఈ జిల్లాల సంఖ్య ఏడుకు పెరగనుంది.

## 123 ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు కేటాయించినా..!

### మమత సర్కార్ తీరుపై కేంద్రం ఫైర్



దిల్లీ: వైద్య విద్యార్థినిపై హత్యాచార ఘటన నేపథ్యంలో మహిళల భద్రతకు సంబంధించి బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీకి రాసిన లేఖపై కేంద్రం ఘాటుగా స్పందించింది. మమత సర్కార్ మహిళల భద్రత విషయంలో వైఫల్యం చెందిందని కేంద్ర మహిళా, శిశుసంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణ దేవి మండిపడ్డారు. ఈ మేరకు సీఎం మమతా బెనర్జీకి సోమవారం ఆమె లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం 123 ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక కోర్టులను కేటాయించి నప్పటికీ.. వీటిలో చాలా వరకు ప్రారంభించలేదని ఆక్షేపించారు. "మహిళలు, బాలికలకు భద్రతా చర్యలు అమలు చేయడంలో బెంగాల్ ప్రభుత్వం విఫలమైంది. రాష్ట్రంలో 48,600 అత్యాచారం, పోక్సో కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ.. ఇంకా 11 ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టులను ప్రారంభించేందుకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఉమెన్ హెల్ప్ లైన్ , ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ , చైల్డ్ హెల్ప్‌లైన్‌లను సమర్థంగా అమలు చేయడంలో విఫలమయ్యారు. బాధిత మహిళలకు తక్షణ సాయం అందించడంలో ఈ సేవలు ఎంతో అవసరం. కేంద్ర ప్రభుత్వం పలుమార్లు గుర్తు చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వీటిని ఇంకా ఏకీకృతం చేయలేదు. ఈ లోపం కారణంగా రాష్ట్రంలోని మహిళలు, చిన్నారులు ఆపద సమయంలో అవసరమైన సహాయాన్ని కోల్పోతున్నారు" అని మండిపడ్డారు. మహిళలు, చిన్నారులపై జరుగుతోన్న నేరాలను ఎదుర్కొనేందుకే కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయ సంహితను దేశవ్యాప్తంగా 2024 జులైలో నుంచి అమల్లోకి తీసుకొచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా అత్యాచారం, సామూహిక అత్యాచారం, మైనర్లపై లైంగిక వేధింపులు వంటి వికృత చేష్టలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవన్నారు. మహిళలు, చిన్నారులపై వివక్ష, హింసను నియంత్రించేందుకు తక్షణమే సమర్థమంతమైన చర్యలు తీసుకోవాలని మమత సర్కార్‌కు సూచించారు.

## 'సినర్జిన్' కంపెనీ ప్రమాదం.. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం



అమరావతి: అనకాపల్లి జిల్లా పరవాడలోని సినర్జిన్ కంపెనీ బాధితులకు పరిహారం ఇస్తున్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురి కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇస్తున్నట్లు చెప్పారు. అచ్యుతాపురం సెజ్, పరవాడ సినర్జిన్ కంపెనీ.. ఈ రెండు ప్రమాదాల్లోనూ బాధితులను ఆదుకున్నది కూటమి ప్రభుత్వమేనన్నారు. కార్మికుల కుటుంబాలను అడ్డం పెట్టుకొని వైకాపా నేతలు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రమాదం జరిగిన కొన్ని గంటల్లోనే సీఎం చంద్రబాబు విశాఖ వచ్చి బాధితులకు భరోసా కల్పించారని గుర్తు చేశారు. రెండు ఘటనలపై హోంమంత్రిగా తాను ఇక్కడే ఉండి పర్యవేక్షించానని అనిత చెప్పారు.

## సెప్టెంబర్ చివరి నాటికి టీడీఆర్ బాండ్ల అక్రమాలు తేలుస్తాం: మంత్రి నారాయణ



అమరావతి: తిరుపతి నగరపాలక సంస్థ సంస్థలో (తిరుపతి కార్పొరేషన్)లో జరిగిన అక్రమాలపై తప్పు చేసిన వారి మీద త్వరలో చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పు చేసిన వారు ఎవ్వరూ తప్పించుకోలేరని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ చెప్పారు. తిరుపతిలో సోమవారం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తీరుప తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ తిరుపతి నగరపాలక సంస్థలో టీడీఆర్ బాండ్ల పంపిణీలో భారీ మొత్తంలో అవినీతి జరిగిందని, ఈ వ్యవహారంపై ఇప్పటికే ఏసీబీ విచారణ మొదలైందని చెప్పారు. తిరుపతి టీడీఆర్ బాండ్ల పంపిణీ వ్యవహారంలోనే గత వైసీపీ ప్రభుత్వం హయాంలో బారీ ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయని మంత్రి నారాయణ గుర్తు చేశారు. ఇదే విషయంపై మాకు అనేక అనుమానాలు ఉన్నాయని, ఈ వ్యవహారం మొత్తం బయటకు లాగడానికి ఇప్పటికే ఏసీబీ విచారణ ఆదేశించామని మంత్రి నారాయణ గుర్తు చేశారు తిరుపతి నగరపాలక సంస్థలో టీడీఆర్ బాండ్ల పంపిణీ విషయంలో వేలాది కోట్ల రూపాయలు గోల్ మాల్ జరిగిందని ఇప్పటికే అనేకమంది ఫిర్యాదు చేశారని, ఆ ఫిర్యాదులు పరిశీలించిన తర్వాత చంద్రబాబు ప్రభుత్వం ఏసీబీ విచారణకు అనుమతి ఇచ్చిందని మంత్రి నారాయణ మీడియాకు చెప్పారు. తిరుపతి నగరం అభివృద్ధిని అడ్డం పెట్టుకొని కోట్లాది రూపాయలు దోచుకున్న వ్యక్తులు ఎవరైనా సరే మా ప్రభుత్వం వారిని వదిలిపెట్టదని, చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ హెచ్చరించారు. సెప్టెంబర్ చివరివారంలోపు తిరుపతి టీడీఆర్ కుంభకోణం కేసు దర్యాప్తు ఓ కొలిక్కి వస్తుందని, ఇప్పటికే ఏసీబీ అధికారులు విచారణ ముమ్మరం చేశారని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా భారీ అవినీతి అక్రమాలు జరిగాయని మంత్రి నారాయణ ఆరోపించారు ఇతర శాఖల్లో పనిచేసే ఉద్యోగులను తిరుపతి నగరం పాలక సంస్థలు, రాష్ట్రంలోని అనేక మున్సిపాలిటీలలోకి డిప్యూటేషన్ పై తీసుకు వచ్చి ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా వారికి బాధ్యతలు అప్పగించారని, అలా వచ్చిన ఉద్యోగులు భారీ అవినీతికి, అక్రమాలకు పాల్పడ్డారని మంత్రి నారాయణ ఆరోపించారు. వచ్చే ఆరు నెలల్లో ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖలో పూర్తి స్థాయిలో మార్పులు చేస్తామని, అన్ని సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి నారాయణ ప్రజలకు హామీ ఇచ్చారు.

## అనకాపల్లి జిల్లాలో 912 కిలోల గంజాయి పట్టివేత



అనకాపల్లి: ఒడిశా నుంచి ఏపీకి తరలిస్తోన్న 912 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. లారీలో తరలిస్తుండగా.. అనకాపల్లి జిల్లాలో పోలీసులు అడ్డుకొని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. మరో ఐదుగురిని అరెస్టుచేయాల్సి ఉందని జిల్లా ఎస్పీ దీపిక తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.45లక్షలు ఉంటుందని అంచనా.

**విజయవాడలో 200 కిలోల గంజాయి పట్టివేత: డీసీపీ**

విజయవాడలో ఇప్పటివరకు సుమారు 200 కిలోలకు పైగా గంజాయిని పట్టుకున్నట్లు డీసీపీ హరికృష్ణ తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న 120 మందిని అదుపులోకి తీసుకున్నామని, 35 కేసులు నమోదు చేశామని చెప్పారు. మత్తు పదార్థాలు సేవించే 150 ప్రాంతాలను గుర్తించామని, అనుమానాస్పదంగా ఉన్న ప్రాంతాల్లో నిఘా పెడుతున్నామన్నారు. ప్రజల్లో అవగాహన కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు.

## జమ్మూకశ్మీర్‌లో పొత్తు సమస్యలు.. రంగంలోకి కాంగ్రెస్ ట్రబుల్ షూటర్స్



శ్రీనగర్: అసెంబ్లీ ఎన్నికలకు కేంద్రపాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్ సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ, కాంగ్రెస్ మధ్య పొత్తు కుదిరిన సంగతి తెలిసిందే. అయితే.. సీట్ల పంపకాలపై ఇరు పార్టీల మధ్య చర్చల వేళ విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. అభ్యర్థులను ప్రకటించే సమయం సమీపిస్తున్న తరుణంలో.. ఈ సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే పార్టీలోని ఇద్దరు సీనియర్ నేతలను ట్రబుల్ షూటర్స్‌గా శ్రీనగర్‌కు పంపినట్లు సమాచారం. ఎన్‌సీ నాయకుడు ఫరూఖ్ అబ్దుల్లా కాంగ్రెస్‌తో పొత్తుకు అంగీకరించిన విషయం తెలిసిందే. తొలి విడత ఎన్నికల నామిషన్ల దాఖ లు ప్రక్రియకు రేపే తుది గడువు. దీంతో విభేదాలను తొలగించేందుకు హస్తం పార్టీ సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, సల్మాన్ ఖుర్షీద్‌లను శ్రీనగర్‌కు పంపినట్లు తెలుస్తోంది.

**విభేదాలకు అదే కారణమా..?**

ఫరూఖ్ అబ్దుల్లాతో పాటు ఆయన కుమారుడు ఒమర్ అబ్దుల్లాతో భేటీ కానున్నట్లు సమాచారం. ఇటీవల రెండు పార్టీల సమావేశంలో కశ్మీర్‌లోయలో కాంగ్రెస్‌కు ఐదు స్థానాలు.. జమ్మూ కశ్మీర్‌లో 28 నుంచి 30 సీట్లలో పోటీ చేయాలని ఎన్‌సీ ప్రతిపాది ంచింది. అయితే.. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన కాంగ్రెస్ మరికొన్ని స్థానా లు కావాలని డిమాండ్ చేసింది. దీంతో ఈ అంశం ఇరు పార్టీల మధ్య విభేదాలకు కారణమైనట్లు సమాచారం. ఎన్నికల వేళ అడ్డంకులను తొలగించేం దుకు కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోంది. ఎన్‌సీ అగ్రనేతలను శాంతియుతమైన చర్చలు జరపాలంటూ ట్రబుల్ షూటర్స్‌గా తమ నేతలను పంపినట్లు తెలుస్తోంది. కాగా.. 2014లో చివరగా జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత ప్రభుత్వ ఏర్పాటుకు పీడీపీతో భాజపా పొత్తు పెట్టుకుంది. 2019లో కేంద్రం ఆర్టికల్ 370 రద్దు చేసింది. దీంతో జమ్మూకశ్మీర్ రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా మారింది. వచ్చే నెలలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో (సెప్టెంబరు 18న తొలి విడత, సెప్టెంబరు 25న రెండో విడత, అక్టోబరు 1న మూడో విడత) పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబరు 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ ఆపడం మంచిదే



విజయవాడ: ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ ఆపడం మంచిదేనని ఏపీ రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వ ఆదేశాల మేరకే అప్పట్లో నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఆ లావాదేవీల్లో అవినీతి జరిగితే చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో బొప్పరాజు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న రెవెన్యూ సదస్సుల విజయవ ంతానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఐఆర్‌సీ, 12వ పీఆర్సీ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. "ఏ కార్యాలయంలోనూ పురాతన రికార్డులకు భద్రత లేదు. దీనికోసం రికార్డు అసిస్టెంట్ పోస్టులివ్వాలని కోరుతున్నాం. తహసీల్దార్ కార్యాలయాలకు వాచ్‌మెన్ పోస్టులు భర్తీ చేయలేదు. మదనపల్లె దస్త్రాల దహనం కేసులో దోషులెవరో తేలలేదు. రెవెన్యూ ఉద్యోగులు భయభ్రాంతులకు గురవుతున్నారు. వారిపై తప్పుడు అభిప్రాయానికి రావొద్దు. సీఐడీ విచారణ పూర్తయ్యాక అప్పుడు ఓ నిర్ణయానికి వద్దాం" అని బొప్పరాజు వ్యాఖ్యానించారు.


# ఎడిటోరియల్

## కృత్రిమ సంక్షిప్తం

పుస్తకం మొత్తం చదవనక్కరలేకుండా కేవలం అట్టల వెనుక ఉన్నది చదివి కూడా 'సమీక్ష' రాయొచ్చునని... సాహిత్య ప్రపంచంలో ఒక జోక్. చదవడానికి బద్ధకించడం అనేది సర్వ మానవ సమస్య. మన సినిమా రూపొందుతున్నది దీని ఆధారంగానే కాబట్టి దీన్నొకసారి చదవమని 'ఎ కాక్ అండ్ బుల్ స్టోరీ'లో సినిమా నటుడి పాత్రధారికి దర్శకుడి పాత్రధారి ఒక పుస్తకం ఇస్తాడు. ఆ నూరు పేజీల భారీ పుస్తకాన్ని చదవలేక, అందులోని సారాంశం ఏమిటో తన భార్యను చెప్పమంటాడు నటుడు. అలాంటివాళ్ల కోసమే కాబోలు, పుస్తకాలు సంక్షిప్తంగా రావడం మొదలైంది. కాలం తెచ్చిన మార్పుల్లో వేగం ఒకటి. దేనిమీదా ఎక్కువసేపు ఎవరూ నిలబడటం లేదనేది అందరూ అంగీకరిస్తున్న మాట. ప్రయాణ సాధనాలు పెరిగి జీవితం వేగవంతం కావడానికీ, పాఠకులు చదవడం తగ్గిపోవడానికీ సంబంధం ఉంది. ఆ పెరిగిన వేగానికి తగినట్టుగా పాఠకులను శ్రోతలుగా మార్చడానికి ఆడియో బుక్స్ మార్కెట్ ప్రయత్నించింది. గంటల తరబడి ఉండే నవలలు యథాతథంగా రికార్డు చేస్తే ఖర్చుతో పాటు అసలుకే మోసం రావొచ్చు. అలా పుట్టినవే అబ్రిడ్జ్‌డ్ ఆడియో బుక్స్. హెలెన్ కెల్లెర్, ఎడ్గార్ అలెన్ పో, డైలాన్ థామస్ లాంటివారి రచనలు అమెరికాలో తొలుదొలుత ఆడియో బుక్స్‌గా వచ్చాయి. అలాగే అచ్చు పుస్తకాలు ఎన్నో కుదించుకుని అందుబాటులోకి వచ్చాయి. అలా కుదించడం వల్ల కొత్త పాఠకులు సాహిత్యంలో అందుబాటులోకి వచ్చారు. ఉదాహరణకు ఇలా వచ్చిన 'ఏడు తరాలు', 'గాన్ విత్ ద విండ్' లాంటి నవలల అనువాదాలు తెలుగులో ఎంతో ఆదరణ పొందాయి. ఎన్నో మేలిమి రచనలను 'పీకాక్ క్లాసిక్స్' ప్రత్యేకించి సంక్షిప్తంగా తెలుగులోకి అనువదింపజేసి ప్రచురించింది. సచిత్ర బొమ్మల భారతం, సచిత్ర బొమ్మల రామాయణం లాంటి పుస్తకాలు మనకు తెలియనివి కాదు. పిల్లల కోసం, పిల్లలంత ఓపిక మాత్రమే ఉన్న పెద్దల కోసం ఎన్నో పుస్తకాలు ఇలా పొట్టిరూపాల్లో వచ్చాయి. పుస్తకాలను సంక్షిప్తం చేయడం దానికదే ఒక ఎడిటింగ్ స్కిల్. సారం చెడకుండా, టోన్ మారకుండా, 'అనవసర' వివరాలు లేకుండా కుదించడం చిన్న విషయమేమీ కాదు. రచయిత ఒక పదం వాడటానికి ఎంతగా ఆలోచిస్తాడో, దాన్ని తొలగించడానికి సంక్షిప్తకుడు అంతే గింజుకుంటాడు. అలాంటి రంగంలోకి కృత్రిమ మేధ జొరబడటమే ఇప్పుడు సాహిత్య లోకంలో సంచలనమైంది. ఐఫోన్, ఐప్యాడ్ యూజర్ల కోసం జూలై నుంచి కొత్త ఏఐ యాప్ 'మాజిబుక్' అందుబాటులోకి వచ్చింది. ఆంగ్ల క్లాసిక్ రచనలను కుదించడం ఈ యాప్ ప్రత్యేకత. మాబీ డిక్, ఎ టేల్ ఆఫ్ టు సిటీస్, ద కౌంట్ ఆఫ్ మాంటె క్రిస్టో, క్రైమ్ అండ్ పనిష్‌మెంట్, డ్రాకులా, రాబిన్‌సన్ క్రూసో, ద త్రీ మస్కటీర్స్, ద పిక్చర్ ఆఫ్ డోరియన్ గ్రే, ద గ్రేట్ గాట్స్‌బీ లాంటి రచనలు ఇందులో ఉన్నాయి. ఇందులో అత్యధికం తెలుగులోకి అనువాదమైనవే. ఉదాహరణకు చార్లెస్ డికెన్స్ రాసిన 'ఎ టేల్ ఆఫ్ టు సిటీస్' ప్రారంభ వాక్యాలు ఉద్విగ్నభరితంగా ఉంటాయి. 'ఇట్ వాజ్ ద బెస్ట్ ఆఫ్ టైమ్స్, ఇట్ వాజ్ ద వరస్ట్ ఆఫ్ టైమ్స్.' ('అది ఒక వైభవోజ్వల మహాయుగం, వల్లకాటి అధ్వాన్న శకం'బీ రెండు మహానగరాలు– తెన్నేటి సూరి అనువాదం.) వీటిని, 'ఇట్ వాజ్ ఎ టైమ్ వెన్ థింగ్స్ వర్ వెరీ గుడ్ అండ్ వెరీ బ్యాడ్' ('అదొక చాలా మంచి చాలా చెడ్డల కాలం') అని ఏఐ కుదించిందని విమర్శకులు ఎత్తిపొడుస్తున్నారు. సంక్లిష్టమైన వాక్య సంచయనానికి లోనుకావడం బౌద్ధిక వృద్ధికి కీలకం అంటారు యూనివర్సిటీ ఆఫ్ బఫెలోకు చెందిన లింగ్విస్టిక్స్ ప్రొఫెసర్ కసాండ్రా జాకబ్స్. రచయితలు తమ పదాలను ఉద్దేశపూర్వకంగా ఎంచుకుంటారనీ, ఏఐ సరళీకృతం చేయడంలో అవి నష్టపోతామనీ ఆమె చెబుతారు. కథకు సంబంధించిన అసలైన అంతరార్థం పోయి, అది తప్పుడు భావనకు దారితీయవచ్చని హెచ్చరిస్తారు. మరో రకమైన విమర్శ భాషకు సంబంధించినది. పొలిటికల్ కరెక్ట్‌నెస్, తటస్థ మాటల వాడుక పెరుగుతున్న నేపథ్యంలో, అలాగే శిక్షణ పొందివుండే ఏఐ 'సహజంగానే' రచనలోని అసలు మాటల స్థానంలో బోలు మాటలు చేర్చవచ్చు. కొన్నింటిని వివాదాస్పదమైన అంశాలుగా అది చూడవచ్చు. దాంతో రచనలోని భావోద్వేగ తీవ్రతకు తీవ్రనష్టం వాటిల్లుతుంది. అయితే, 'పుస్తకాలను, వాటి ఆలోచనలను ప్రజాస్వామీకరించడమే' తమ మిషన్ అని మాజిబుక్ సమర్థించుకుంటోంది. ఆంగ్లం నేర్చుకుంటున్నవారు, పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఇంకా డిస్‌లెక్సియా, తీవ్ర ఏడీహెచ్‌డీ ఉన్నవారికి ఇవి ఉపకరిస్తాయని చెబుతోంది. 'రోబో' సినిమాలో 'చిట్టి రోబో' వందల పుస్తకాలను ఇట్టే స్కాన్ చేయగలుగుతాడు. పుస్తకాలు చదవాలి అనుకుంటూనే చదవలేకపోయే అందరి కల అది. తలగడగా పెట్టుకుంటే వాటికవే అక్షరాలు తలలోకి వెళ్లిపోతే బాగుంటుందని చిన్నతనంలో అనుకోనివాళ్లెవరు? అదంతా 'కృత్రిమ' ప్రపంచం. సహజ ప్రపంచంలో మనమే చదువుకోవాలి. సహజంగా చదవలేనప్పుడే కృత్రిమ సాయం అవసరం అవుతుంది. అయితే, రామాయణాన్ని ఆసాంతం చదవనూవచ్చు. కట్టె కొట్టె తెచ్చె అనేలా విషయమేమిటో తెలుసుకోనూవచ్చు. కానీ విషయం ఏమిటి అని తెలుసుకోవడంలో అసలు విషయం మొత్తం రాదనేది రసజ్ఞులందరికీ తెలుసు. విందు భోజనం విందు భోజనమే, రుచి చూడటం రుచి చూడటమే! ఏది కావాలి అనేది మన మేధో కడుపును బట్టి నిర్ణయించుకోవడమే. కానీ ఓసారంటూ రుచి చూడటం కూడా విందు భోజనానికి ఉపక్రమించేలా చేస్తుందేమో! కాకపోతే ఆ రుచి ఆ విందుకు దీటుగా ఉండాలి.

# నేటి నుంచి చెన్నూరు శ్రీ నాగేశ్వర స్వామి ఆలయంలో నవగ్రహ, ధ్వజ స్తంభ, శిఖర కలిశ ప్రతిష్ట మహోత్సవాలు



రాయల్ జర్నలిజం,(చెన్నూరు) ఆగస్టు, 26 : చెన్నూరు బస్టాండ్ సమీపంలో ట్రంక్ రోడ్డు పక్కన వెలసిన పురాతన శ్రీ నాగేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 27వ తేదీ మంగళవారం నుంచి 29వ తేదీ గురువారం వరకు ఆదిత్యది నవగ్రహ. ధ్వజ. శిఖర. కలిశ. ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీ లలితాంబిక సమేత నాగేశ్వర స్వామి ఆలయంలో పునర్నిర్మాణ పనులు కింద 30 లక్షలు వ్యయంతో ఆలయంలో గోపురాలు నవగ్రహమంటపం వివిధ నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు. ఇందులో భాగంగా ఈనెల 27వ తేదీ ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ. గోపూజ. గణపతి పూజ. పుణ్యాః వచనం. నవగ్రహ మంట పారాధన. కంకణ ధారణ. బుద్వికరణం. యాగశాల ప్రవేశం. మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలు నిర్వహిస్తారు. 28వ తేదీ బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు ప్రాతఃకాల పూజ. యంత్రాలకు మహా న్యాస పూర్వక రుద్రాభిషేకం. గణపతి . నవగ్రహ. వాస్తు. పురుష. శ్రీ సుక్త హెూమాలు. చండీ హెూమం. మృత్యుంజయ హెూమం. మంగళహారతి. తీర్థ ప్రసాద వినియోగం అలాగే సాయంత్రం మహాస్నపనం. దీక్ష హెూమం. ధాన్యాదివాసం. సయ్యాది వాసం. పుష్పాదివాసం. మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం నిర్వహిస్తున్నారు. 29వ తేదీ గురువారం ఉదయం 8:15 గంటలకు ప్రతిష్ట. 9:45 గంటలకు ధ్వజ నవగ్రహ ప్రతిష్ట. ప్రాణ ప్రతిష్ట. కళ న్యాసం. నేత్రో నిమ్మలనం. పూర్ణాహుతి నిర్వహిస్తున్నారు. ఉదయం 11 గంటలకు శివపార్వతుల కళ్యాణం మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్న సంతర్పణ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. వేద పండితుడు మరియు ఆలయ అర్చకులు కోడూరు కమలాకర్ శర్మ వేద పండితులు పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయం ఎదుట చల్వపందిల్లు ఏర్పాటు చేశారు. మహోత్సవాలను సందర్శించే భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు.

# రిలే దీక్షలను జయప్రదం చేయండి



రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 26 :ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వద్ద 27 ,28, 29 తేదీలలో జరిగే రిలే నిరసన దీక్షలు జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు తెలిపారు. స్థానిక అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గ్రహాల్లో ఉన్నటువంటి పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు గత ఏడు సంవత్సరాల నుండి ట్రంకు పెట్టెలు, దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు పూర్తిస్థాయిలో ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని మండిపడ్డారు. 2023 సంవత్సరం నవంబర్ నెల నుండి మెస్, కాస్మోటిక్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా విడుదల చేయకపోవడం వలన హాస్టల్ వార్డెన్ విద్యార్థులకు నాణ్యమైన సరుకులతో కూడిన భోజనాన్ని అందించలేకపోతున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులు చాలీచాలని వసతులతో ఇబ్బందులు పడుతున్నారని. అనేకమార్లు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కూడా కనీసం ఆ భవనాల వైపు కన్నెత్తి కూడా చూడలేదని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సొంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్ మరమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా మంచి విద్యా కేంద్రంగా పేరు ఉందని ఇక్కడికి అనేక ప్రాంతాల నుండి పేద వర్గాల విద్యార్థులు ప్రభుత్వ హాస్టల్లో ఉండి చదువుకుందామని వస్తే ఈ భవనాల్లో సీట్లు ఖాళీగా లేవని వార్డెన్స్ చెప్పగా వెనుతిరిగి వెళ్ళిపోయే పరిస్థితి నెలకొందని అన్నారు. మెస్ చార్జీలను విడుదల చేయకపోవడం వలన హాస్టల్ వార్డెన్స్ అప్పులు పాలవుతున్నారని, ఎక్కడా పూర్తిస్థాయిలో వార్డెన్స్ లేరని తక్షణమే జిల్లా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో వార్డెన్ లు , కుక్లను, వాచ్మెన్లను తక్షణమే నియమించాని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాయచోటి నియోజకవర్గం నాయకులు శ్రీధర్ నాయక్, సతీష్ నాయక్, వాసు, రఘుపతి , మణికంఠ ,మధు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకలు దిన్నిపల్లె వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక ఉత్సవాలు

## చిన్ని కృష్ణుడు గోపికల వేషధారణతో అల్లరించిన చిన్నారులు



(రామసముద్రం) ఆగస్ట్ 26 రాయల్ జర్నలిజం . రామసముద్రం మండలంలో కృష్ణాష్టమి వేడుకలు అంబరాన్నంటాయి. ఈ వేడుకలు పాలు వేణుగోపాల స్వామి ఆలయాలలో జరుపుకొన్నారు. ఇందులో పిల్లలు కృష్ణుని గోపికల వేషధారణలు ఆటపాటలతో అలరించారు. మండలంలోని ఊలపాడు పంచాయతీ దిన్నిపల్లె గ్రామం లోవేణు గోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పెద్దన్నవంశీయులు గ్రామస్తులు మాజీ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు రాజేష్ స్వామి ఉదయం ఆలయం శుద్ధి చేసి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలో గ్రామస్తులు గ్రామపెద్దలు ఆధ్వర్యంలో గొప్ప అన్నదానం నిర్వహించారు. అలాగే పలుగ్రామాల్లో కుదురుచీమనపల్లె. వనగానపల్లి, బరిడేపల్లె. ఎలావానెల్లూరు బలసముద్రం గ్రామాల్లో కృష్ణుని ఆలయాలలో పలు రకాల పుష్పాలతో అలంకరణ చేశారు. మండలంలోని పలు పాఠశాల విద్యార్థులు కృష్ణుని గోపికల వేషధారణలు. ఆటల పాటలతో అలరించారు. విద్యార్థులతల్లి దండ్రులు పాల్గొన్నారు.

# తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టడమే టిడిపి పార్టీ సంకల్పం



రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 26: గౌరవ రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలతో. మన టిడిపి ఆప్ ద్వారా కంటెంట్ ను షేర్ చేయడంలో టాప్ పెర్ఫార్మెన్స్ కనబరిచిన 20 మందికి గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తమ్ముడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్బాషా చేతుల మీదుగా రాష్ట్ర పార్టీ పంపిన లేఖలను ఇచ్చి వారికి శాలువా కప్పి సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ. తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టడమే పార్టీ సంకల్పమని తెలిపారు . ఆంధ్రప్రదేశ్ సంక్షేమం ప్రజలకు మంచి భవిష్యత్తు లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు వైసిపి నాయకులు కంకణం కట్టుకున్నారని వారు చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలని తెలియపరిచారు మీరు పడిన కష్టాన్ని తప్పకుండా పార్టీ గుర్తిస్తుందని తెలిపారు.

# హిందూ ముస్లింలు అన్నదమ్ముల వలె కలిసి మెలిసి ఉండాలి

## శాంతి కమిటీ సమావేశంలో సీఐ పురుషోత్తం రాజు




రాయల్ జర్నలిజం,చెన్నూరు,ఆగస్టు 26 : చెన్నూరు పాత బస్టాండు సమీపం లో వెలసిన శ్రీ లలితాంబిక సమేత నాగేశ్వర స్వామి ఆలయం నందు జరగబోయే ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హిందూ ముస్లిం పెద్దలు తగు జాగ్రత్తలు పాటించాలని సీఐ పురుషోత్తమ రాజు తెలిపారు. సోమవారం ఉదయం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో హిందూ– ముస్లిం పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాంతి కమిటీ పెద్దలతో సిఐ మాట్లాడుతూ, శ్రీ లలితాంబిక సమేత నాగేశ్వర స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మించబోయే ధ్వజస్తంభ మహోత్సవంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఇరువు వర్గాల పెద్దలు సమన్వయంగా ఉండాలని ఆయన తెలిపారు. అలాగే ఇరు వర్గాల లోని పిల్లలు ఎవరైనా ఏదైనా కవ్వింపు చర్యలకు పాల్పడితే అలాంటి వారిని గ్రామ పెద్దలైన తమరు పెద్దవారిగా తమ పిల్లలను తమరి వారించి పంపించాలని తెలియజేశారు. చెన్నూరు మండలం పచ్చని పాడి, పంటలకు పేరుగాంచినదని అందరూ అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటూ అన్యోన్యంగా జీవించేవారని తెలిపారు. శివాలయం, మసీదు ఎదురు ఎదురుగా ఉన్న కారణంగా ఇరు వర్గాల పెద్దలు ఎవరికి ఎలాంటి సమస్యలు రాకుండా సమన్వయంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన తెలిపారు. అలా కాకుండా ఎవరైనా కవ్వింపు చర్యలకు పాల్పడితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలియజేశారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, ఇంది రెడ్డి శివారెడ్డి, ఆకుల ప్రసాద్ బాబు, ముదిరెడ్డి రవి రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఆకుల చలపతి, అన్వర్ భాష, షబ్బీర్, మునీర్ అహ్మద్, వారిష్, జుమన్,హస్రత్, గ్రామ పెద్దలు, శాంతి కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలి



(రామసముద్రం)ఆగస్ట్ 26 రాయల్ జర్నలిజం. మండలంలో వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను పూజించాలని రామసముద్రం ఎస్సై చంద్రశేఖర్ ప్రజలను కోరారు. ఎస్సై మాట్లాడుతూ రసాయనాలతో చేసిన విగ్రహాలను వాడడంతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. కావున ప్రజలందరూ మట్టి వినాయకుని ఏర్పాటు చేసి పూజలు చేయాలని ఎస్సై తెలియజేశారు. మండలంలోని గ్రామాల్లో వినాయక మండ పాలు ఏర్పాటుకు ముందస్తు పోలీస్ అనుమతులు పొందాలని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఆలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 26: సంబేపల్లెమండలంనారాయణరెడ్డి గారిపల్లె గ్రామం పొన్నెల్లవాండ్ల పల్లెలో నూతనంగా నిర్మించిన గుర్రప్ప స్వామి ఆలయంలో సీనియర్ నేత.. వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ,మాజీఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలకు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికి, ఆయన చేత ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి, తీర్థ ప్రసాదాలు అందించి, దృశ్యాలువతోసత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డిమాట్లాడుతూ ఆలయాలు నాగరికతకు ప్రతీకలు నీ నూతన ఆలయ నిర్మాణాలు కు గత జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, రాయచోటి జెడ్ పి టి సి వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ డిసిసిబి డైరెక్టర్ సేర్ వెంకట్రామిరెడ్డి , బిసి నాయకులు నాగరాజు యాదవ్, రఘు, శివ శంకర్ యాదవ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సిపినాయకులను పరామర్శించిన నేత శ్రీకాంత్ రెడ్డి



రాయల్ జర్నలిజం( రాయచోటి) ఆగస్టు 26: రాయచోటి పట్టణానికి చెందిన అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నవైఎస్ఆర్ సిపి నాయకులును సోమవారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష తండ్రి ఇలియాస్ బాష ను, గుండె సంబందింత సమస్యకు స్టెంట్ వేయించుకుని వాల్మీకి స్టేట్ లో ఇంటి వద్ద విశ్రాంతి పొందుచున్న వైఎస్ఆర్ సిపి నాయకుడు అష్రఫ్ ను శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్యపరిస్థితులనడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్ బాష,వైఎస్ఆర్ సిపి పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్,ఖలీల్, ఏ కె తదితరులు పాల్గొన్నారు

## రాయచోటిలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

### గిరిజన నృత్యాలతో శోభయాత్ర



రాయల్ జర్నలిజం (రాయచోటి )ఆగస్టు 26 : రాయచోటిలో సోమవారం నాడు ఘనంగా తీజ్ ఉత్సవాలు మరియు గిరిజన నృత్యాలతో శోభయాత్ర చేసినట్లు. తీజ్ ఉత్సవ కమిటీ సభ్యులు. బుక్ ఏ విశ్వనాథ నాయక్, రాందాస్ నాయక్ మదన్మోహన్ నాయక్ రామానుజన్ నాయక్ అన్నయ్య నాయక్ శంకర్ నాయక్ బిల్లు నాయక్ నారాయణ నాయక్ లు తెలిపారు. ఈ సందర్భంగా తీజ్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ. బంజారా పండుగలలో అతి ముఖ్యమైన పండుగ తీజ్ ఈ పండుగ బంజారా సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకని.. పెళ్లికాని ఆడపడుచులు కలలు పండుగా భిన్నమైన సాంప్రదాయ పద్ధతులు అతి పవిత్రంగా తొమ్మిది రోజులు పాటు జరిగే వేడుకని వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు సస్యశ్యామలంగా ఉండాలని బంజారా కన్నెపిల్లలు తేజ్ బుట్టలు పెట్టి గోధుమ విత్తనాలు విత్తి తీజ్ దీక్ష చేపట్టి తొమ్మిది రోజులు పాటు నీరు పోసి నారు పెంచి మొక్కలు తీర్చుతూ. అనంతరం బుట్టలను నీటిలో కలిపివేసారు. షిరిడి సాయిబాబా గుడి దగ్గర నుండి బంగ్లా సర్కిల్ వరకు తిజ్ ఉత్సవ శోభాయాత్ర చేసి అనంతరం గిరిజన నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మూడే వినోద్ నాయక్, తిరుపాల్ నాయక్ రామాంజులు నాయక్ రఘునాథ నాయక్ చక్రే నాయక్ శ్రీనివాసులు నాయక్ నాగమణి నాయక తదితరులు పాల్గొన్నారు

## చెన్నూరులో ఘనంగా శ్రీ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### ఆలయాలకు పోటెత్తిన భక్తులు



రాయల్ జర్నలిజం,(చెన్నూరు) ఆగస్టు, 26: మండల కేంద్రమైన చెన్నూరులో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని చెన్నూరు ప్రధాన రామాలయంలోని రాధాకృష్ణ మందిరం. చెన్నూరు బ్రాహ్మణ వీధిలో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో పాండురంగ స్వామి మందిరంలో చెన్నూరు నాగల కట్ట వీధిలో ఇస్కాన్ మందిరంలో చెన్నూరు మండలం కొండపేట గ్రామంలో వెలసిన ఇస్కాన్ భజన మందిరంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఇస్కాన్ భక్తులు. మహిళలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆంజనేయ స్వామి ఆలయం లో వెలసిన శ్రీ పాండురంగ స్వామి కి తెల్లవారుజామున ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. చెన్నూరు ప్రధాన రామాలయంలో రాధాకృష్ణ మందిరంలో రాధాకృష్ణులకు తెల్లవారుజామున ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో రాధాకృష్ణులు ప్రజలకు దర్శనం ఇచ్చారు. శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని గోపూజ నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. చెన్నూరు నాగలకట్ట వీధిలో వెలసిన ఇస్కాన్ భజన మందిరంలో ఇస్కాన్ భక్తులు ప్రజలు ప్రత్యేక భజనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. చెన్నూరు మండలం కొండపేట గ్రామంలో వెలసిన ఇస్కాన్ భజన మందిరంలో తెల్లవారుజామున ఐదు గంటల నుంచి హరే కృష్ణ హరే కృష్ణ భజనలు నిర్వహించారు. ఇక్కడ శ్రీ కృష్ణ బలరాములు ను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భజన మందిరం నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైపోయిన ఎస్టి గృహాలు



రాయల్ జర్నలిజం,(బాపట్ల)ఆగస్టు 26: బాపట్ల జిల్లా కర్లపాలెం మండలంలో లంక కాలువ కట్టమీద ఉన్న తొమ్మిది ఎస్టీ గృహాలు కరెంటు షార్టు సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైపోయాయి. విషయం తెలుసుకున్న బాపట్ల జిల్లా కలెక్టర్ సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘటన జరిగినప్పుడు బాధితులు కూలి పనులకు వెళ్లి ఉన్నందువల ఘటనస్థలిలో ఎవరును లేరని బాధితులు తెలిపారు. ప్రాణ నష్టం జరగలేదు. కలెక్టర్ బాధితులకు వెంటనే నిత్యవసర వస్తువులు భోజన ఏర్పాట్లు చేసి ప్రతి కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కలెక్టర్ ఈ విషయాన్ని వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి 40 వేల రూపాయలు వచ్చే విధంగా ఆర్థిక సహాయం అందిస్తామని,ప్రభుత్వం తరపున నాలుగు లక్షల రూపాయ లతో మౌలిక సదుపాయాలతో కూడిన పక్కా ఇల్లు నిర్మించి అంద చేస్తామని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు. బాపట్ల శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ ఒక్కొక్క కుటుంబానికి పదివేల చొప్పు న ఆర్థిక సహాయం అందజేస్తామని నరేంద్ర వర్మ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జాయింట్ కలెక్టర్ బి సుబ్బారావు కర్ల పాలెం ఎమ్మార్వో, ,ఎస్సై లు ఉన్నారు. వీరు కూడా బాధ్యత కుటుంబా లను పరామర్శించడం జరిగింది.

## విశ్వమాత మదర్ థెరీసా జయంతి



రాయల్ జర్నలిజం, (వాల్మీకిపురం), ఆగస్టు 26: విశ్వమాత మదర్ థెరీసా జయంతిని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉర్దూ మైనారిటీ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభు చరణ్ మాట్లాడుతూ క్రైస్తవ సన్యాసిగా 1931 మే 24న భారతదేశంలో అడుగుపెట్టిన మదర్ కోల్ కతాలోని సెయింట్ మేరీ పాఠశాలలో పనిచేస్తుండగా మురికివాడల్లో కటిక పేదరికంతో ఉన్న వారిని చూసి మదర్ చెల్లించి పోయారని ది మిషనరీస్ ఆఫ్ చారిటీ సంస్థను స్థాపించి ఎవరి ఆదరణకు నోచుకోని రోగులు, అనాధల్ని అక్కున చేర్చుకోవడం ప్రారంభించారన్నారు. ఆమె సేవలు దేశ, విదేశాల్లో గుర్తింపు పొందాయని, ఆమె సంస్థ సేవలు దేశ, విదేశాల్లో విస్తరించి విశ్వమానవ సేవలో మదర్ తరలించారన్నారు. మదర్ సేవలను గుర్తించి 1979 లో నోబెల్ బహుమతి ఇచ్చారన్నారు, 1980లో మదర్ కు భారతరత్న లభించిందన్నారు. ప్రపంచంలో శాంతికి, సేవకు ప్రతీకగా మదర్ నిలిచారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవ మల్లిక, ఉపాధ్యాయులు యాస్మిన్ భాను, విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీ కృష్ణాష్టమి కళ్యాణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరైన సుగవాసి బాల సుబ్రహ్మణ్యం



రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 26 : రాయచోటి టౌన్,పాత గొల్లపల్లి,లో గ్రామస్తుల ఆహ్వానం మేరకు శ్రీ కృష్ణాష్టమి స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం ఈ సందర్భంగా వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి శ్రీ కృష్ణుని తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవంలో ప్రధాన అర్చకులు,శ్రీకృష్ణుని ఉపాసకులు గొల్లపల్లి గ్రామస్తులు శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుగవాసి బాల సుబ్రహ్మణ్యం ని పూర్ణ కలశం తో ఎదురెళ్లి శాలువాలో పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట, రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏకీకృత పెన్షన్ విధానాన్ని అంగీకరించే ప్రసక్తే లేదు



రాయల్ జర్నలిజం( రాయచోటి )ఆగస్టు 26: ఏకీకృత పెన్షన్ విధానాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని యుటిఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్,షేక్ జాబీర్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో ఆదివారం జరిగిన యుటిఎఫ్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని,చాలా సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా అటు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు,ఇటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వ్యతిరేకిస్తూ ఉద్యమాలు చేస్తున్న తరుణంలో ఉద్యోగులకు ఏమాత్రం ప్రయోజనం చేకూర్చడం లేదన్నారు. ఎన్ పియస్ పేరును మాత్రమే యూపీఎస్ గా మార్చి అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఏకీకృత పెన్షన్ స్కీమ్(యుపిఎస్) ఉద్యోగులను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కేవలం ఎన్‌పీఎస్ పేరును యూపీఎస్‌గా మార్చిందన్నారు. యుపిఎస్ అనేది కేవలం ఆంధ్రప్రదేశ్ యొక్క అష్యూర్డ్ పెన్షన్ స్కీమ్ యొక్క కాపీ అని,ఎన్.పి.ఎస్ అనేది సంస్కరణకు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తుందని,ఇది ఆమోదయోగ్యం కాదన్నారు. పాత పెన్షన్ స్కీమ్ (ఓపిఎన్)ఒక ముఖ్యమైన రాజకీయ సమస్యగా మారిందన్నారు. ఓపిఎస్ గత లోక్‌సభ ఎన్నికలను ప్రభావితం చేసిందన్నారు. ఉద్యోగులలో కోపం,సంభావ్య రాజకీయ పరిణామాలను పరిగణనలోకి తీసుకుంటే,కనీస ఉపశమనం అందించడానికి కేంద్ర ప్రభుత్వం యొక్క ఎత్తుగడ మోసపూరిత వ్యూహం అన్నారు. ఓపిఎస్ కోసం పోరాటం కొనసాగడమే కాకుండా మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. పాత పెన్షన్ పథకానికి ప్రత్యామ్నాయం ఆమోదయోగ్యం కాదన్నారు. పాత పెన్షన్ పథకాన్ని పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలన్నారు. అలాగే పిఎఫ్ఆర్డిఏని రద్దు చేసి 10 శాతం జీతం తగ్గింపును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్ నాయుడు,జిల్లా సహాధ్యక్షులు శివారెడ్డి,జిల్లా సిపిఎస్ కన్వీనర్ రమణమూర్తి,జిల్లా కార్యదర్శి భాస్కర్ రెడ్డి,అక్రమ్ భాష,శ్రీధర్ రెడ్డి,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై కార్యకర్తలతో చర్చించిన మాజీ ఎమ్మెల్యే




రాయల్ జర్నలిజం (రాయచోటి,) ఆగస్టు 26: గాలివీడు మండలం తూముకుంట గ్రామ సమస్యలపై ఆదివారం ప్రజలు, కార్యకర్తలు,నాయకులతో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి చర్చించారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. వర్షాభావ పరిస్థితుల వల్ల వేరుశనగ పంట ఎండిపోతోందని రైతులు ఆయన ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకార్యకర్తలు, నాయకులకు ఎల్లవేళలా తోడుంటానని ఆయన భరోసానిచ్చారు. గాలివీడు మండలం తూముకుంట మాజీ సర్పంచ్ బయారెడ్డిని ఆదివారం స్థానిక వైఎస్ఆర్ సిపి నాయకులుతో కలసి ఆయన పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు. తూముకుంట గ్రామం కొత్తపల్లెకు చెందిన వైఎస్ఆర్ సిపి నాయకుడు ధర్మారెడ్డి మనువడి కేశఖండన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి, మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆవుల నాగభూషణ్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మా అమరనాథ్ రెడ్డి,సర్పంచ్ లు ఉమాపతి రెడ్డి,కామసాని చెన్న కేశవరెడ్డి, జానకిరామంజులు రెడ్డి,క్రిష్ణా రెడ్డి, ఉమా ప్రభాకర్, కుమార్ నాయుడు, మాజీ సర్పంచ్ చీపాటి చిన్నపు రెడ్డి, నాగేశ్వరమ్మ, కుడుముల ధర్మారెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ నల్లాబత్తుని రమణా రెడ్డి,వైసీపీ నాయకులు , ఆంజనేయరెడ్డి, క్రిష్ణా రెడ్డి,వెలిగల్లు రమణా రెడ్డి, విశ్వనాధ రెడ్డి,శ్రీహరి నాయుడు, జమీల్, రెడ్డెప్ప నాయుడు,కుడుముల రమణా రెడ్డి,సోషల్ మీడియా టీం షమీర్, శేఖర్ సలాది, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## సమతా సైనిక్ దళ్ పుంగనూరులో సదస్సు



(రామసముద్రం)ఆగస్టు 26 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండలం నూతనంగా ఏర్పడిన సమతా సైనిక్ దళ్ పుంగనూరులో సోమవారం ఏపీ భవన్ లో ఏర్పాటుచేసిన ఎస్సీ వర్గీకరణ కి వ్యతిరేకంగా సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి రామ సముద్రం సమత సైనిక్ దళ్ జనరల్ సెక్రటరీ రామాంజులు నీ ఆహ్వానించడంతో ఆయన పలు అంశాల పైన చర్చించారు. సమత సైనిక్ దళ్ ఒక ఆర్మీల పనిచేస్తుందని తెలిపారు.

## కృష్ణాష్టమి సందర్భంగా చిన్ని కృష్ణుడు వేషధారణలో చిన్నారులు



(రామసముద్రం)ఆగస్టు 26 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మండలంలో చిన్నారులు చిన్ని కృష్ణుడు గోపికల వేషధారణలో పలువురిని ఆకట్టుకున్నారు. చిన్నారి మహిధర్ సాయి చేసిన నృత్యాలకు పలువురు అభినందించారు.

## స్వయం సంఘాల గ్రూపుల్లో ప్రతి మహిళ ఆర్థిక శక్తిగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం



రాయల్ జర్నలిజం (లక్కిరెడ్డిపల్లి) : స్వయం సహాయక సంఘాల్లోని ప్రతి మహిళ ఆర్థిక శక్తిగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమని ఇన్చార్జ్ ఎంపీడీవో గురు ప్రసాద్ పేర్కొన్నారు .ఆ జీవిక లఖపతి ది ది దేశవ్యాప్తంగా వర్చువల్ విధానంలో దేశ ప్రధాని ప్రారంభించిన సందర్భంగాఆదివారం మండల సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సంతోష కుమారి మరియు ఇన్చార్జ్ ఎంపీడీవో గురు ప్రసాద్ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో గురు ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు అని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం అందించి అభివృద్ధి కార్యక్రమాలు మరియు స్వయం సహాయక రుణాలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని గ్రూపు సభ్యులు తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకుని సకాలంలో చెల్లించాలని సూచించారు ఏపీఎం నిరంజన్ ప్రతి మహిళ ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు, టైలరింగ్, పాడి చేతివృత్తులు ఉత్పత్తుల తయారీ మొదలగునవి చేసుకుంటూ కుటుంబ ఆదాయం 10000 వచ్చే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు ఫుడ్ ప్రాసెసింగ్ పథకం గురించి డిఆర్పి రాజశేఖర్ మాట్లాడుతూ యూనిట్ పెట్టదల్చుకున్న వారికి ప్రభుత్వం 35 శాతం సబ్సిడీతో రుణాలు ప్రభుత్వం అందిస్తున్నదని రాజశేఖర్ తెలిపారు అనంతరం అజవిక సిఆర్పి లకు లఖ పతి ది ది లకు సర్టిఫికెట్లు మరియు బ్యాంకు లింకేజ్ 2.16 కోట్ల మెగా చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అహల్య సీసీలు అకౌంటెంట్ని యానిమేటర్ తదితరులు పాల్గొన్నారు

## సమతా సైనిక్ దళ్ ఒక్క సోల్జర్ లా పని చేస్తుంది



(రామసముద్రం) ఆగస్టు 26 రాయల్ జర్నలిజం. ఆదివారం ఉదయం మండల కేంద్రంలోని దళిత మండల నాయకులు సమావేశం అయ్యారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ స్ఫూర్తితో దళిత సమస్యల సాధనకోసం రామసముద్రం మండలంలో సమతా సైనిక దళ్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. మండల కేంద్రంలో ని దిగువ దళిత వాడలో ఉన్న అంబెడ్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన దళితుల సమావేశంలో దళ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. సమతా సైనిక దళ్ మండల శాఖ అధ్యక్షుడు గా జయరాజ్, ఉపాధ్యక్షుడు గా బాలాజీ,ప్రధాన కార్యదర్శి గా రామంజులు, కోశాధికారి గా మాజీ జెడ్పీటీసీ శివశంకర్ తో పాటు ఏడు మంది దళ్ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషన్ పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఆమోదయోగ్యమైన ది కాదని,దీనిపై దళితులకు అవగాహన కల్పించడంకోసం మండలం లోని అన్ని గ్రామాలలో పర్యటించి దళితులను చైతన్యం చేస్తామని అన్నారు. ఉపాధ్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ ఈ సమత సైనిక్ దళ్ సంస్థలు ప్రతి ఒక్కరూ సభ్యులుగా చేరాలని వారికి ఒక డ్రెస్ కోడ్ ఉంటుందని దళిత సమస్యలపై ఒక సోల్జర్ల పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు మండల అధ్యక్షుడు కృష్ణప్ప, శివ,కొమ్ము నారాయణస్వామి,శ్రీ నివాసులు,నాగరాజ, వికలాంగుల అధ్యక్షుడు సోమశేఖర్ పలువురు దళితులు పాల్గొన్నారు.


# విజృంభిస్తున్న గ్రామ సింహాలు భయాందోళనలో ప్రజలు



(రామసముద్రం )ఆగస్ట్ 26 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల కేంద్రంలో మరియు గ్రామంలో గ్రామ సింహాలు విచ్చలవిడిగా స్వైరా విహారం చేస్తు న్నాయి. దారిని పోయే బాటసారులు, మోటార్ సైకిల్‌పై వెళ్లేవారిపై ఒక్కసారిగా దాడులకు పాల్పడుతున్నాయి. దీంతో ప్రజలు భయాం దోళనకు గురౌతున్నారు. స్థానిక సంత మార్కెట్లో, ప్రధానమైన కూడళ్లు, వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ గొర్రెల పైన మేకల పైన నాటి చేస్తున్నాయి మరియు ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఒంటరిగా వెళ్లే వారిపై మూకుమ్మడిగా దాడికి పాల్పడుతున్నాయి. విద్యార్థులను ఒంటరిగా స్కూలుకు పంపాలంటే తల్లీదండ్రులు బయపడాల్సిన పరిస్థితులు నెలకు న్నాయి. కుక్కలు, కోతుల వ్యవహారాన్ని ఇప్పటికే పలు దఫాలుగా పంచాయితీ అధికారులు,దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కుక్కలు, భారీ నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



# ఇంటి పైనున్న వాటర్ ట్యాంకు నిండి నీరు వృథా అవుతోందా? ఇక నో ఛాన్స్



అమరావతి : ఇప్పుడు ప్రతీ ఇంటిపై నీటి అవసరాల కోసం ట్యాంక్ను ఏర్పాటు చేసుకోవడం సర్వసాధారణమైపోయింది.. అయితే మనం ఏదో పనిలోపడి మోటారు స్విచ్ ఆఫ్ చేయడం మర్చిపోతుంటాం.ఇంతలోనే ట్యాంకు నిండిపోయి వోవర్ ఫ్లో అయ్యి చాలా మంచినీరు వృధా అవుతుండడం కూడా కనిపిస్తుంటుంది.. అంతేకాదు హడావిడిగా బయటకు వెళ్దామని బాత్రూమ్లోకి వెళ్లి స్నానం చేస్తుండగా అకస్మాత్తుగా ట్యాంకులో నీరు ఖాళీ అయిపోయిన సందర్భమూ చాలా మందికి ఎదురై ఉంటుంది. ఈ సమస్యలన్నిటికీ పరిష్కారాన్ని కనుగొన్నానని అంటున్నారు అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురంకు చెందిన జానా భగవాన్ అనే వ్యక్తి.ఆయన సొంత అనుభవంలోనుంచి పుట్టిన ఆలోచనకు ఓ వరికరం రూపుదిద్దుకుంది. ఎటువంటి ఎలక్ట్రానిక్ డివైస్ లేకుండా కేవలం మెకానికల్గా పీవీసీ పైపులు, ఒక 20 యామ్స్ స్విచ్, ఒక బాల్ వంటి గుండ్రని ప్లాస్టిక్ వస్తువు.. ఇలా కలగలిపి ఓ వాటర్ రోబోట్ మిషన్ను తయారు చేశారు. ఇది సమర్ధవంతంగా పనిచేయడం తోపాటు సుదీర్ఘకాలం పనిచేస్తుందని ఆయన చెబుతున్నారు. సోషల్ మీడియా ద్వారా మార్కెటింగ్ కూడా విజయవంతంగా చేస్తున్నారు.

**ఎటువంటి ఎలక్ట్రానిక్ సర్క్యూట్ లేకుండానే..**

భగవాన్ తయారు చేసిన ఈవాటర్ రోబోట్ మిషన్లో ఎటువంటి ఎలక్ట్రానిక్ స్యూట్ కలిగిన డివైస్ ఉండదు.. పూర్తిగా మెకానికల్ డివైజ్. ఇంటిపైనున్న ట్యాంకులో నీళ్లు ఖాళీ అయ్యాక ఆటోమెటిక్గా మోటారు ఆన్ చేయడం.. అదే ట్యాంకులో నీళ్లు 25 శాతం ఖాళీ అయ్యాక ఆటోమెటిక్గా మోటారు ఆన్ అవ్వడం అంతా పీవీసీ పైపుల అమరిక ద్వారా స్విచ్ను ఆన్ ఆఫ్ చేస్తుంది. ట్యాంకులో నీళ్లు ఖాళీ అయిన పరిస్థితుల్లో ప్లాస్టిక్ ఫ్లోట్ బాల్ కిందకు జారడం వల్ల పైన అమరికలో పైపు స్విచ్ను కిందకు నొక్కుతుంది. దీంతో స్విచ్ ఆన్ అయ్యి మోటారు ఆన్ అవుతుంది. మళ్లీ నీళ్లు నిండాక ప్లాస్టిక్ ఫ్లోట్ బాల్ పైకి లేచి పైప్ ద్వారా స్విచ్ను పైకి నొక్కుతుంది. దీంతో స్విచ్ ఆఫ్ అయ్యి మోటారు ఆగిపోతుంది.అయితే సబ్మెర్సిబుల్ మోటార్లుకు కేవలం ఆఫ్ అవుతుందని, ఈ వాటర్ రోబోటిక్ మిషన్ పూర్తిస్థాయిలో ఆన్ ఆఫ్ ఆటోమెటిక్గా పనిచేసేందుకు ప్రివెంటర్, మెగ్నటిక్ కాంట్రాక్ట్ వినియోగించాలని భగవాన్ చెబుతున్నారు. బీకాం వరకు చదువకున్న భగవాన్ స్థానికంగా జ్యూయలరీ వ్యాపారం చేస్తుండగా కుమారుడు, కుమార్తె, కోడలు ముగ్గురూ డాక్టర్లు కావడం, సొంత ఊరిలోనే ఆసుపత్రి నిర్వహించడం విశేషం.

# బైక్ పై కూతురితో వెళ్తుండగా ఎస్సైను గుద్దిన టెంపో..బాలిక మృతి



హైదరాబాద్ : హైదరాబాద్ వాహనంలో నేడు భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో యువతీ మరణించగా., మరొకరికి తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు చూస్తే.. నగరంలోని బేగంపేట లో ఉన్న లైఫ్ స్టైల్ బిల్డింగ్ వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఎస్పీఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ శంకర్ రావు తీవ్ర గాయాలు పాలవ్వగా.. అతని కుమార్తె ప్రసన్న స్పాట్ లోనే మరణించింది. ఓ టెంపో వాహనం బైకును వెనుకనుంచి ఈ సంఘటన చోటు చేసుకుంది. సంఘటన సమయంలో ప్రసన్నకి తీవ్ర గాయాలు కావడంతోనే అక్కడికక్కడే మృతి చెందింది. ఇక తండ్రి సబ్ ఇన్స్పెక్టర్ శంకర్ రావుకు తీవ్ర గాయాలు కావడంతో అతని దగ్గరలోని ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడికక్కడే చనిపోయిన ప్రసన్న మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ కి తరలించారు. ఈ ఘటనపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు.

# ఏపీ నుంచి సర్దుకున్న పొంగులేటి కంపెనీలు




హైదరాబాద్ : తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్, వాటి అనుబంధ కంపెనీలు ఏపీలో కొన్ని వేల కాంట్రాక్టులు పొందాయి. విద్యుత్ పనుల దగ్గర నుంచి గనుల సీవరేజీ వసూలు వరకూ ఎందులో అవకాశం ఉంటే అందు లో కాంట్రాక్టులు పొందాయి.డూప్లికేట్ బ్యాంక్ గ్యారంటీలను సమర్పి ంచాయి. ఇప్పుడు ప నులు చేయడం ఆపేశాయి. సర్దుకుని వెళ్లిపో యాయని .. ఒప్పుకున్న ధరలకు పనులు చేయడం కష్టమని వారు చెబుతున్నారని అధికారవర్గాలు చెబుతున్నాయి.కొట్టుకు పోయిన రాజంపేట అన్నమయ్య డ్యాం కట్టేందుకు కూడా రాఘవ కన్ స్ట్రక్షన్స్ నే కాంట్రాక్ట్ తీసుకుంది. కానీ ప్రారంభించలేదు. విద్యుత్ కాంట్రా క్టులు.. ఇతర పనులు చాలా తీసుకుంది. కానీ పనులు మాత్రం చేయలేదు. ఇప్పుడు పనులు చేసే ఆసక్తి లేనట్లుగా అసలు కదలి కల్లేవు. ఆ కాంట్రాక్టులకు ఇచ్చిన విదేశీ బ్యాంకు గ్యారంటీలు ల్యాప్స్ అయిపోయాయి. వేరే గ్యారంటీలు ఇవ్వాలని అధికారులు అడుగు తూంటే స్పందించడం లేదని చెబుతున్నారు.జగన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు అయిన పొంగులేటి%ా% తెలంగాణలో కేసీఆర్ తో దూరం పెరిగిన తర్వాత వ్యాపారాల్ని ఎక్కువగా ఏపీలో చూసుకు న్నారు. చాలా కాంట్రాక్టులు పొందారు. ఇప్పుడు అక్కడ టీడీపీ గెలిచే సరికి.. ఇక వర్కవుట్ అవడం కష్టమేనని సర్దుకుని వెళ్లిపో యారు. అయితే ఏపీ ప్రభుత్వం ఏం చేయబోతోందన్నది ఆసక్తికరం.

# బస్సుల్ని ఆపి, ప్రయాణికుల్ని దింపి కాల్పులు.. 23 మంది మృతి



న్యూఢిల్లీ : పాకిస్థాన్‌లో దారుణం చోటుచేసుకుంది. కొందరు సాయుధులు రహదారిని అడ్డగించి, వాహనాల నుంచి ప్రయాణికుల్ని కిందికి దింపేసి కాల్పులు జరిపారు.బలూచిస్థాన్ లోని ముసాఖెల్ జిల్లాలో సోమవారం జరిగిన ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోయారని డాన్ మీడియా సంస్థ వెల్లడించిందిముసాఖెల్ జిల్లాలోని రరాషమ్‌లోని రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. కొందరు సాయుధులు దారిని అడ్డగించి, అటుగా వస్తోన్న బస్సులు, ట్రక్కుల్లో నుంచి ప్రయాణికుల్ని దింపి, వారి గుర్తింపు తనిఖీ చేశారు. తర్వాత వారిపై కాల్పులు జరపడంతో 23 మంది మృతి చెందారు. అంతేగాకుండా వాహనాలకు నిప్పుపెట్టారు. పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన ప్రయాణికులే లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు మీడియా పేర్కొంది. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. బలూచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్టీ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఏలియన్లు ఉన్నమాట నిజమే.. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ సంచలన కామెంట్స్




అమరావతి : ఏలియన్స్ గురించి ఎవరో చెబితే మనం పట్టించుకోవాల్సిన అవసరం ఉండదు. కానీ ఇస్రో ఛైర్మన్ ఎస్? సోమనాథ్ వాటి గురించి మాట్లాడారు. ఏలియన్స్ ఉ న్నమాట నిజమేనని ఆయన కామెంట్ చేశారు.ప్రముఖ యూట్యూబర్ రణవీర్ అలహాబాదియా పాడ్ కాస్ట్?లో సోమనాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వివరాలివీ.."భూమిపైనే కాకుండా విశ్వంలో ఎక్కడైనా ఏలియన్స్ ఉండి ఉండొచ్చు. ఉ దాహరణకు గత వందేళ్లలో భూమిపై ఉన్న మానవులతో పాటు విశ్వంలో ఉన్న అన్ని జీవులు అభివృద్ధి చెంది ఉంటాయి. మానవుడి కంటే కొన్ని జీవరాశులు టెక్నాలజీలో చాలా ముందు కూడా ఉన్నాయో. భూమిపై కాకుండా వేరే చోట ఏవైనా జీవరాశులు 1000 సంవత్సరాలు అడ్వాన్సుగా, 1000 సంవత్సరాలు వెనుకబడి ఉండొచ్చు" అని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ పేర్కొన్నారు.భూమిపై ఉన్న జీవులతో పోలిస్తే ఏలియన్స్ భిన్నంగా ఉంటాయని ఆయన చెప్పుకొచ్చారు. ఏలియన్ల శరీరం జినోమిక్, ప్రోటీన్?తో నిర్మితమై ఉ ండొచ్చన్నారు. అందుకే మానవులు, ఏలియన్స్ మధ్య సంఘర్షణలు జరిగే అవకాశం ఉందని ఇస్రో చీఫ్ అభిప్రాయపడ్డారు.ఏలియన్ల గురించి కొన్ని విషయాలను తమ దేశం దాచిపెడుతోందని అమెరికా మాజీ ఎయిర్ ఫోర్స్ ఇంటెలిజెన్స్ అధికారి డేవిడ్ గ్రుష్ ఇటీవలే సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు అమెరికా కాంగ్రెస్‌కు ఆయన కొన్ని సాక్ష్యాలను సమర్పించారు. 1930వ దశకం నుంచే ఏలియన్లకు సంబంధించిన చాలా సమాచారాన్ని అమెరికా సేకరించిందని డేవిడ్ గ్రుష్ తెలిపారు. అయితే గ్రుష్ వ్యాఖ్యలను అమెరికా రక్షణ శాఖ తోసిపుచ్చింది. అమెరికా ప్రభుత్వ పరిశోధకులకు గ్రహాంతర వాసుల గురించి ఎలాంటి ఆధారాలు దొరకలేదని స్పష్టం చేసింది. ఏదిఏమైనప్పటికీ ఏలియన్లు అనే అంశం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా ఉంది. ప్రజలకు కూడా వాటి గురించి తెలుసుకోవాలనే ఆసక్తి ఎక్కువగా ఉంది.

# ఇండిగోలో ప్రయాణికుడికి చేదు అనుభవం




అమరావతి : ప్రఖ్యాత ఇండిగో ఎయిర్‌లైన్స్ సేవలపై ప్రయాణికులు అసహనం వ్యక్తంచేస్తున్న ఘటనలు తరచూ వెలుగులోకి వస్తున్నాయి. ఎయిర్‌లైన్స్ తన సేవలను మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంటోందని అభిప్రాయపడుతున్నారు. తాజాగా ఓ ప్రయాణికుడు సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్‌గా మారుతోంది.అస్సాంకు చెందిన మోనిక్ శర్మ అనే వ్యక్తి కోల్‌కతా నుంచి గువాహటికి ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో వెళ్లాడు. అయితే ఆ సమయంలో రూ.45,000 విలువగల వస్తువులున్న బ్యాగ్‌ను అతడు పోగొట్టుకున్నాడు. ఈ విషయాన్ని ఎయిర్‌లైన్స్ దృష్టికి తీసుకువెళ్లగా పరిహారంగా రూ.2,450 ఇస్తామని పేర్కొన్నారు.మోనిక్ శర్మ స్నేహితుడు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అందులో తమ స్నేహితుడు బ్యాగ్‌ను పోగొట్టుకున్నట్లు పేర్కొన్నారు. బ్యాగ్‌లో డ్రైవింగ్ లైసెన్స్, పాన్, ఆధార్ వంటి ముఖ్యమైన పత్రాలతో పాటు రూ.45,000 విలువైన వస్తువులు ఉన్నాయని తెలిపారు. బ్యాగ్‌ను కోల్‌కతా విమానాశ్రయంలో తనిఖీ చేశారని, అయితే అది గువాహటికి చేరుకోలేదని సిబ్బంది తెలిపినట్లు పేర్కొన్నారు. మార్గమధ్యలో బ్యాగ్ పడిపోయిందా అంటూ ఎయిర్‌లైన్స్‌ను ప్రశ్నించారు. తమ సమస్యను ఇండిగోకు తెలియజేస్తే వారు రూ.2,450 ఇస్తామని ప్రకటించారని, కేవలం బ్యాగ్ ధర దానికంటే ఎక్కువ ఉంటుందని వాపోయారు. ఈ చర్యలు ప్రయాణికులను అవమానించేలా ఉన్నాయని అసహనం వ్యక్తంచేశారు. ఈ పోస్ట్ వైరల్ కావడంతో ఓ నెటిజన్ స్పందిస్తూ "చెక్ ఇన్ లగేజీలో విలువైన వస్తువులు (ముఖ్యంగా నగదు, నగలు) ఉంచవద్దని విమానయాన సంస్థలు ముందే పేర్కొంటాయి. ఈ విషయంలో వినియోగదారుల కోర్టు కూడా ఈ విషయంలో ఏమీ చేయలేదు.. ఇక దానిని వదులుకోవడమే.." అని పేర్కొన్నారు."పోగొట్టుకున్న బ్యాగ్‌ను వెతకడానికి రెండు విమానాశ్రయాలను సంప్రదించాల్సింది. వేరే వాళ్లు పొరపాటున అతడి బ్యాగ్‌ను తీసుకువెళ్లే అవకాశం కూడా ఉంది" అంటూ మరో నెటిజన్ స్పందించారు. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ఇండిగో మీడియా బృందం స్పందించి, తనకు కాల్ చేసిందని ప్రయాణికుడు పేర్కొన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# యూపీఐ తరహాలో యూఎల్ఐ.. ఇక రుణాలు తీసుకోవడం సులభం!




అమరావతి : యూపీఐ సేవల ద్వారా డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో కొత్తతరహా సేవలకు నాంది పలకనుంది.రుణాలు తీసుకోవడాన్ని సులభతరం చేయడం కోసం యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్‌ను జాతీయస్థాయిలో త్వరలో లాంచ్ చేయనుంది. గతేడాదే 'ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్' పేరిట పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన ఆర్‌బీఐ.. అవి సత్ఫలితాలు ఇవ్వడంతో త్వరలో దేశవ్యాప్తంగా సేవలు అందించేందుకు సిద్ధమైంది."డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో యూపీఐ ఏవిధమైన పాత్ర పోషిస్తోందో.. రుణ వితరణలో యూఎల్ఐ కూడా అదే పాత్ర పోషించబోతోంది. దేశ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ జర్నీలో యూఎల్ఐ కీలక భూమిక నిర్వహించబోతోంది" అని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. బెంగళూరులో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన దీనిపై మాట్లాడారు.

**మీ ఆధార్ దుర్వినియోగం అయ్యిందా? తెలుసుకోవడం ఎలా..?**

భూ రికార్డులు మొదలుకొని, ఇతర ముఖ్యమైన డిజిటల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా యూఎల్ఐ పనిచేస్తుందని చెప్పారు. దీనివల్ల రుణ ఆమోద ప్రక్రియ సరళతరం కానుందని తెలిపారు. రుణం పొందేందుకు డాక్యుమెంటేషన్ ప్రక్రియ అవసరం ఉండదని శక్తికాంతదాస్ వివరించారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ, వ్యవసాయ రుణాల జారీ వేగవంతం కానుందని పేర్కొన్నారు. గతేడాది ఆగస్టు 17న ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్ పేరిట పైలట్ ప్రాజెక్ట్‌ను లాంచ్ చేశారు. ఆర్‌బీఐకి చెందిన రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ ద్వారా దీన్ని చేపట్టారు.

# బంగ్లాదేశ్‌లో అనిశ్చితి వేళ.. భారత్‌లోని ఇద్దరు దౌత్యవేత్తలపై వేటు



అమరావతి : బంగ్లాదేశ్‌లో అనిశ్చిత పరిస్థితుల వేళ.. భారత్‌లోని రాయబార కార్యాలయాల్లో పనిచేస్తున్న ఇద్దరు అధికారుల పై సస్పెన్షన్ వేటు పడింది.ఈమేరకు మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ హై కమిషన్‌లో ఫస్ట్ సెక్రటరీగా కొనసాగుతున్న షబాన్ మహమ్మద్, కోల్‌కతాలోని బంగ్లాదేశ్ కాన్సులేట్‌లో పనిచేస్తున్న రంజన్ సేన్‌పై ఈ వేటు వేసింది.తన పదవీకాలం ముగియడానికి ముందే రాజీనామా చేయాలని షబాన్‌ను బంగ్లా ప్రభుత్వం ఆదేశించింది. అలాగే రంజన్‌ను విధుల నుంచి తొలగించింది. ఇటీవల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన ఆందోళన తీవ్ర హింసాత్మకంగా మారి వందల మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘర్షణల నేపథ్యంలో షేక్ హసీనా ప్రధాని పీఠం నుంచి దిగిపోయి దేశాన్ని వీడాల్సి వచ్చింది. ప్రస్తుతం ఆమె భారత్‌లోనే ఉన్నారు. హసీనా ప్రభుత్వం రద్దవడంతో అక్కడ నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. తమ ప్రభుత్వం అన్ని దేశాలతో స్నేహసంబంధాలు కొనసాగిస్తుందని యూనస్ తెలిపారు.ఇదిలాఉంటే.. బంగ్లాదేశ్‌లో అడపాదడపా అల్లర్ల ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఆదివారం రాత్రి రాజధాని ఢాకాలో విద్యార్థులకు, పారామిలిటరీ దళమైన అన్సార్ సభ్యులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో కనీసం 50 మంది వరకు గాయపడ్డారు. విలేజ్ డిఫెన్స్ ఫోర్స్‌గా పిలిచే అన్సార్ సభ్యులు తమ ఉద్యోగాలను ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా ఆందోళన చేపట్టారు. దీనిపై తాత్కాలిక ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో ఆదివారం ఉదయం వారు ఆందోళనను విరమించారు.ఇది తెలుసుకున్న విద్యార్థి సంఘాలు నిరసన చేపట్టాయి. ఢాకా యూనివర్సిటీ నుంచి సెక్రటేరియట్ వరకు మార్చ్ చేపట్టాయి. దీన్ని అన్సార్ సభ్యులు అడ్డుకున్నారు. తాత్కాలిక ప్రభుత్వంలో అడ్వైజర్‌గా ఉన్న విద్యార్థి నాయకుడు నహీద్ ఇస్లామ్ సహా పలువురు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే నిన్న రాత్రి విద్యార్థులు మళ్లీ ఆందోళన చేపట్టారు. ఇది కాస్తా హింసాత్మకంగా మారి ఘర్షణకు దారితీసింది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# కడప సెంట్రల్ జైల్ పై శ్రద్ధ పెట్టిన చంద్రబాబు, వివేకా హత్య కేసు నిందితులకు షాక్


అమరావతి : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్ సొంత జిల్లా కడపలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకి చంద్రబాబు ప్రభుత్వం ఝలక్ ఇచ్చింది. కడప సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ప్రకాష్ పై చంద్రబాబు ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. వైసీపీ నాయకులతో చట్టాపట్టాలు వేసుకుని తిరిగిన కడప సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ప్రకాష్ ను నెల్లూరు సెంట్రల్ జైలుకు బదిలీ చేస్తూ చంద్రబాబు ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. నెల్లూరు సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న రాజేశ్వరరావును కడప సెంట్రల్ జైలు సూపరింటెండెట్ గా నియమిస్తూ చంద్రబాబు ప్రభుత్వం ఆదేశాలు చేసింది. గత రెండున్నర సంవత్సరాలుగా కడప సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న ప్రకాష్ వైసీపీ నాయకులు ఆదేశాల మేరకు పని చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి వైఎస్. వివేకానంద రెడ్డి హత్య కేసులో అరెస్టు అయ్యి కడప సెంట్రల్ జైల్లో ఉన్న నిందితులకు నకల మర్యాదలు చేశారని సూపరింటెండెంట్ ప్రకాష్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వైఎస్ వివేకానందరెడ్డి రెడ్డి హత్య కేసులో అరెస్ట్ అయిన శివశంకర్ రెడ్డి అదే కడప సెంట్రల్ జైల్లో ఉన్నాడు. కడప సెంట్రల్ జైలులో ఉన్న శివశంకర్ రెడ్డికి రాచమర్యాదలు చేయడానికి కొందరు నేరస్థులని ఆయన ఉండే బ్యారెక్ పక్కనే ఉన్న మరో బ్యారెక్ లో పెట్టారని ఆరోపణలు ఉన్నాయి. పక్క బ్యారెక్ లో ఉంటున్న కొందరు నేరస్తులతో కాలం గడుపుతున్న శివశంకర్ రెడ్డి వారితో రాచమర్యాలు చేయించుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. శివశంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్య రెడ్డి ఎప్పుడంటే అప్పుడు కడప సెంట్రల్ జైలుకు దర్జాగా వెళ్లి తండ్రితో మాట్లాడుతూ వస్తున్నాడని కూడా ఆరోపణలు ఉన్నాయి.

# వైసీపీలో కాక రేపుతున్న రోజా: పార్టీ పేరు అవుట్-అరవ రాజకీయం?



అమరావతి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ మంత్రి ఆర్ కే రోజా వ్యవహారం కలకలం రేపుతోంది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి ఆమె దాదాపుగా క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటూ వస్తోన్నారు. పార్టీ కార్యక్రమాల్లో పెద్దగా చురుగ్గా ఉండట్లేదు. ఎక్కువ సమయాన్ని కుటుంబ సభ్యుల కోసం కేటాయిస్తోన్నారు రోజా. తమిళనాట ఉండే ఆలయాల్లో ఎక్కువగా కనిపిస్తోన్నారామె. తిరుత్తణి సుబ్రహ్మణ్యేశ్వరుడికి కావడిని సమర్పించారు. అంతకుముందు తిరుచెందూర్ సుబ్రహ్మణ్యస్వామివారినీ దర్శించారు. ఇదివరకు ఫ్యామిలీ ట్రిప్‌గా ఇంగ్లాండ్ వెళ్లొచ్చారు. ఇలా కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయాన్ని గడుపుతున్నారు. రాజకీయాలకు దూరంగా ఉంటూ వస్తోన్నారు. ఇది కాస్తా- వైఎన్ఆర్సీపీలో చర్చనీయాంశమౌతోంది. ఆమె ఎక్కువ రోజులు పార్టీలో కొనసాగకపోవచ్చనే అభిప్రాయాలకూ తెర తీసినట్టయింది. దీనిపై రోజుకో చర్చ నడుస్తోంది. జిల్లా రాజకీయాల్లో మాజీ మంత్రి, పుంగనూరు శాసన సభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పెద్దగా పొసగకపోవడం, సొంత పార్టీ నాయకులే తనను ఓడిస్తోన్నారంటూ అధికారంలో ఉన్నప్పుడే పలుమార్లు చెప్పుకోవడం.. వంటి పరిణామాలు ఇప్పుడు మళ్లీ చర్చల్లోకి వచ్చాయి. అదే సమయంలో- రోజా తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో వైఎస్ఆర్సీపీ పేరును ప్రస్తావించకపోవడం కొత్త అనుమానాలను రేకెత్తించింది. నగరి మాజీ ఎమ్మెల్యే, పర్యాటకం- యువజన సర్వీసుల మాజీ మంత్రిగా తన బయోడేటాలో పొందుపరిచారు. పార్టీ గురించి ఎక్కడా రాయలేదు. అకౌంట్ హెడ్డర్‌లో కూడా వైఎస్ జగన్ ఫొటోను తొలగించారు. తాజాగా చోటు చేసుకున్న ఈ పరిణామం రోజా కొనసాగడంపై మరోసారి అనుమానాలను లేవనెత్తినట్టయింది. తమిళనాడు రాజకీయాల వైపు మొగ్గు చూపుతున్నారనే అభిప్రాయాలూ వినిపిస్తోన్నాయి. దళపతి విజయ్ కొత్తగా ప్రకటించిన తమిళగ వెట్రి కజగంలో చేరొచ్చనీ అంటున్నారు.

# తిరుమలలో శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకలు, ఆ సేవలు రద్దు చేసిన టీటీడీ



అమరావతి : కలియుగదైవం శ్రీవెంకటేశ్వరస్వామి కొలువు తీరిన తిరుమలలో ఆగస్టు 27వ తేదీన శ్రీకృష్ణజన్మాష్టమి, ఆగస్టు 28వ తేదీన ఉట్లోత్సవం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. శ్రీ వేంకటేశ్వరస్వామిని సాక్షాత్తు ద్వాపర యుగపురుషుడైన శ్రీకృష్ణునిగా సంస్మరించుకొని తిరుమల శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి చెంత ఆగస్టు 27వ తేదీన రాత్రి 8 గంటల నుండి 10 గంటల నడుమ శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత తిరుమంజనం, ద్వాదశారాధన నిర్వహిస్తారు. అనంతరం ప్రభంద శాత్తుమొర, గోకులాష్టమి ఆస్థానం ఘనంగా చేపడతారు. ఆగస్టు 28వ తేదీన తిరుమలలో ఉట్లోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీ మలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో ఉట్లను కొడుతూ స్వామివార్లకు ఆనందాన్ని చేకూర్చుతారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 28వ తేదీ న శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జిసేవలైన ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. శ్రీకృష్ణజన్మాష్టమి గోగర్భం డ్యామ్ వద్ద ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తున్నారు. టీటీడీ ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో తిరుమలలోని గోగర్భం డ్యామ్ వద్ద ఆగస్టు 27వ తేదీన గోకులాష్టమి వేడుకలు నిర్వహిస్తారు. ఇక్కడి ఉద్యానవనంలో వెలసిన కాళీయమర్ధనుడైన శ్రీకృష్ణునికి ఉదయం10.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అభిషేకం, నైవేద్యం సమర్పిస్తారు. ఈ సందర్భంగా అన్నదానం, ఉట్లోత్సవం నిర్వహించడానికి టీటీడీ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా తిరుమలకు అధిక సంఖ్యలో భక్తులు చేరుకుంటున్నారు. తిరుపతి నుంచి తిరుమలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా తిరుమలలోని బస్ స్టాండ్, క్యూలైన్ల పరిసర ప్రాంతాల్లో కూడా సోమవారం, మంగళవారం ప్రత్యేకంగా అన్నప్రసాదాలు పంపిణి చెయ్యడానికి టీటీడీ అధికారులు ఏర్పాట్లు చేశారు. శ్రీకృష్ణజన్మాష్టమి తిరుమల చేరుకునే భక్తులకు ఎప్పటికప్పుడు అన్నప్రసాదాలు, పాలు, అల్పాహారం అందించడానికి టీటీడీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# గెలిపించేందుకు పీకే వస్తానన్నా.. జగన్ వద్దంటున్నాడే.. ఎందుకు ఏమైంది?



అమరావతి : ఎన్నికల్లో జగన్ దారుణంగా ఓడిపోయారు. వై నాట్ 175 అన్న నినాదంతో బరిలో దిగిన వైసీపీకి దారుణ పరాజయం ఎదురైంది. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత జగన్ లో సైతం స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. అధికారంలో ఉన్న సమయంలో పార్టీతోను, ప్రజలతో దూరం పెరగడం జగన్ ఓటమికి ఒక కారణంగా విశ్లేషణలు ఉన్నాయి. అందుకే తప్పిదాలను సవరించుకోవాలని జగన్ చూస్తున్నారు. వరుసుగా పార్టీ నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మీడియాతోనూ మాట్లాడుతున్నారు. ఇటువంటి సమయంలో ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ వైసీపీకి పనిచేస్తారని టాక్ ప్రారంభమైంది. గత కొద్ది రోజులుగా ఆయన వ్యూహకర్త బాధ్యతల నుంచి తప్పుకున్నారు. స్వరాష్ట్రం బీహార్ లో రాజకీయ పార్టీని ప్రారంభించారు. అక్కడ బిజీగా ఉండడంతో ఏ రాజకీయ పార్టీకి వ్యూహకర్తగా సేవలందించడం లేదు. కానీ ఆ పార్టీకి అవసరమైన సలహాలు సూచనలు మాత్రం అందిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఏపీలో టీడీపీకి ఇదేవిధంగా సూచనలు ఇచ్చారు. అమరావతిలో చంద్రబాబు నివాసానికి వచ్చారు. హైదరాబాద్ వేదికగా సమావేశమై.. ఎన్నికల్లో ఆ పార్టీకి అవసరమైన సూచనలు ఇచ్చారు.

**అప్పట్లో వర్కౌట్ :**2019 ఎన్నికలకు ముందు వైసీపీకి వ్యూహ కర్తగా ప్రశాంత్ కిషోర్ నియమితులయ్యారు. అప్పట్లో ప్రచారంలో మార్పులు, హామీలు, ప్రజలతో మమేకం కావడంపై సూచనలు చేశారు. ఆ సమయంలో అభ్యర్థుల ఎంపికలోనూ కీలకంగా వ్యవహరించారు. 2019 ఎన్నికల్లో జగన్ 151 స్థానాలను సాధించారు. అటు తరువాత ప్రశాంత్ కిషోర్ ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు, స్వరాష్ట్రంలో రాజకీయ పార్టీ ఏర్పాటు వంటి కారణాలతో జగన్ కు దూరమయ్యారు. గత ఐదేళ్లుగా రుషిరాజ్ సింగ్ నేతృత్వంలోని ఐ ప్యాక్ టీం వైసిపి కోసం పనిచేసింది.

**టిడిపికి సలహాలు, సూచనలు :** తెలుగుదేశం పార్టీకి వ్యూహ కర్తగా ప్రశాంత్ కిషోర్ సహచరుడు రాబిన్ శర్మ పనిచేశారు. గత ఐదేళ్లుగా వ్యూహాలను రచించారు. అయితే సరిగ్గా ఎన్నికలకు ముందు చంద్రబాబు ఆహ్వానం మేరకు ప్రశాంత్ కిషోర్ అమరావతికి వచ్చి సమావేశమయ్యారు. జగన్ కు వ్యతిరేకంగా ప్రశాంత్ కిషోర్ ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఎన్నికల్లో జగన్ దారుణంగా ఓడిపోతారని జోష్యం చెప్పారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, మద్యం గురించి కూటమి ప్రచారం వెనుక ప్రశాంత్ కిషోర్ ఉన్నారని వాదన ఉంది. ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడంతో ఐ ప్యాక్ టీం సైతం కనిపించకుండా పోయింది.

**జాతీయ నేత సూచనలతో :** ప్రస్తుతం వైసీపీకి గడ్డు పరిస్థితులు ఎదురయ్యాయి. ఓటమి తర్వాత జగన్ తాడేపల్లి లో ఉండేందుకు ఇష్టపడడం లేదు. బెంగళూరు నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో జగన్ సన్నిహిత జాతీయ నేత ఒకరు ప్రశాంత్ కిషోర్ ను వైసిపి కోసం పనిచేయాలని సూచించారు. అయితే జగన్ వద్దకు ఈ ప్రతిపాదన రాగా ఆయన సుముఖంగా లేరని తెలుస్తోంది. అదే సమయంలో జగన్ నేరుగా ప్రశాంత్ కిషోర్ కలిసేందుకు ప్రయత్నం చేశారని సమాచారం. నేరుగా సేవలు వినియోగించుకోవడం కంటే.. ప్రశాంత్ కిషోర్ సలహాలు, సూచనలు పాటించాలని పార్టీ నేతలు జగన్ కోరినట్లు సమాచారం. దీనిపై ప్రశాంత్ కిషోర్ స్పందించే వరకు స్పష్టత రాదు.

# ఏలూరులో వైసీపీకి బిగ్ షాక్



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో జగన్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఇప్పటికే కీలక నేతలు వైసీపీకి గుడ్‌బై చెప్పగా తాజాగా... ఏలూరులోనూ బిగ్ షాక్ తగిలింది. ఏలూరు నగర మేయర్ నూర్జహాన్, ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు టీడీపీలో చేరనున్నారు. ఎమ్మెల్యే బడేటి చంటి సారథ్యంలో ఈ నెల 27న ఉండవల్లిలో మంత్రి నారా లోకేశ్ సమక్షంలో వీరు టీడీపీ కండువా కప్పుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. నగర పాలక సంస్థకు చెందిన వైసీపీ కార్పొరేటర్లు 30 మంది కూడా తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. వారు మేయర్ దంపతులతో కలిసి వెళ్లి చేరుతారా లేదా ఆ తరువాతా అనే దానిపై స్పష్టత లేదు. ఇప్పటికే ఎమ్మెల్యేతో సంప్రదింపులు జరిపారు. మరోవైపు మేయర్‌తో పాటు కార్పొరేటర్లు చేరితే ఏలూరు నగర పాలక సంస్థ టీడీపీ పరమవుతుందని అంతా భావిస్తున్నారు. మేయర్ భర్త ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేశ్ సమర్థత కలిగిన నాయకులని.. వారి సారథ్యంలో ఎమ్మెల్యే చంటి ఆధ్వర్యంలో నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఏలూరు నగర మేయర్ నూర్జహాన్, ఎస్ఎంఆర్ పెదబాబు దంపతుల రాజకీయ ప్రస్థానం తెదేపాలోనే మొదలైంది. 2013లో అప్పటి టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడేటి బుజ్జి.. నగర పాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో ఎస్ఎంఆర్ పెదబాబును పార్టీలో చేర్చుకుని ఆయన సతీమణి నూర్జహాన్‌ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించారు. ఆ ఎన్నికల్లో ఆమె గెలిచి పీఠాన్ని అధిరోహించారు. అనంతర పరిణామాల్లో 2019 సాధారణ ఎన్నికలకు ముందు పెదబాబు దంపతులు వైసీపీలో చేరారు.

**ఇప్పటికే కుప్పంలో బిగ్ షాక్**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో వైఎస్సార్‌సీపీకి డబుల్ షాక్ తగిలింది. కుప్పంలో ఒక్కసారిగా సీన్ మారిపోతోంది.. ఓవైపు వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి చేరికలు జరుగుతున్నాయి. మరోవైపు మొన్నటి వరకు కళకళలాడిన కుప్పం బైపాస్ రోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం.. హోటల్ అమరావతిగా మారిపోయింది. ఎన్నికల తర్వాత కార్యాలయం ఖాళీ కావడంతో.. ఆ భవన యజమాని హోటల్‌గా మార్చేస్తున్నారు. త్వరలో హోటల్ అమరావతి ప్రారంభిస్తున్న ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అటు వైపుగా వెళుతున్న వారు ఈ మార్పు చూసి షాకవుతున్నారు. మరోవైపు చంద్రబాబు సమక్షంలో కుప్పం మున్సిపాలిటీలో ఐదుగురు కౌన్సిలర్లు, 14 మంది ఎంపీటీసీలు తెలుగు దేశం పార్టీలో చేరారు. మరికొందరు కూడా తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. టీడీపీలో చేరిన వారిలో.. 1, 24 వార్డుల కౌన్సిలర్లు జగన్, సయ్యద్ అలీ ఉన్నారు. 4వ వార్డు కౌన్సిలర్ రాజమ్మ కుమారుడు రవి , 13వ వార్డు కౌన్సిలర్ హంస భర్త సోమశేఖర్, 21వ వార్డు కౌన్సిలర్ లావణ్య భర్త ఎంఆర్ సురేష్ టీడీపీలో చేరారు. వీరితో పాటుగా 14మంది ఎంపీటీసీలు ఉన్నారు. టీడీపీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.

# టీడీపీలోకి మాజీ మంత్రి బాబుమోహన్..! ఎన్టీఆర్ భవన్‌లో బాబుతో భేటీ




హైదరాబాద్ : రాజకీయ జన్మనిచ్చిన టీడీపీలో తిరిగి సినీనటుడు బాబుమోహన్ చేరబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం. చంద్రబాబుతో బాబుమోహన్ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. చేరిక ఇక లాంఛనమేనని పార్టీ వర్గాలు సైతం పేర్కొంటున్నాయి. బాబుమోహన్‌కు ఎన్టీఆర్‌పై ఉన్న అభిమానంతో టీడీపీలో చేరారు. 1999 ఎన్నికల్లో ఆయనకు మెదక్ జిల్లా ఆందోల్ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి టికెట్ ఇవ్వగా విజయం సాధించారు. చంద్రబాబు కేబినెట్‌లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా కూడా పనిచేశారు. అనంతర పరిణామాలతో బీఆర్ఎస్‌లో చేరారు. 2004, 2014లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2018లో బీఆర్ఎస్ నుంచి టికెట్ రాకపోవడంతో బీజేపీలో చేరారు. బీజేపీ నుంచి పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ చేతిలో, 2023లో బీజేపీ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహ చేతిలో ఓడిపోయారు. పార్టీపై గుర్రుగా ఉండి బీజేపీకి రాజీనామా చేసి గతేడాది మార్చి 4న ప్రజా శాంతి పార్టీలో చేరారు. తిరిగి టీడీపీలో చేరేందుకు బాబుమోహన్ ప్రయత్నాలు చేస్తున్నట్లు గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది.

**చేరికలకు పార్టీ అధినేతకు గ్రీన్ సిగ్నల్**

ఆదివారం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి పార్టీ అధినేత చంద్రబాబు హాజరయ్యారు. బాబుమోహన్ సైతం భవన్‌కు వచ్చి బాబుతో భేటీ అయ్యారు. పలు రాజకీయ అంశాలు చర్చించారు. త్వరలోనే టీడీపీలో బాబుమోహన్ చేరనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎప్పుడు చేరేది త్వరలోనే క్లారిటీ రానున్నట్టు సమాచారం. పార్టీ బలోపేతంపై అడుగులు వేస్తున్న అధిష్టానం..ఆ దిశగా ఎవరు వచ్చినా పార్టీలోకి ఆహ్వానించనున్నట్టు ప్రకటించింది. ఈ ప్రకటనలో బాబు మోహన్ చేరికకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. గతంలో పార్టీని వీడిన వారితో ఇప్పటికే కొంతమందితో మాట్లాడినట్టు సమాచారం. ఎవరెవరు పార్టీలో చేరుతారనేది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

# భారత్ మొదలెట్టింది.. అప్పట్నుంచే పాక్‌కు ఓటములు: మాజీ క్రికెటర్ రమీజ్ రజా



న్యూఢిల్లీ : క్రికెట్ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓడినా.. గెలిచినా ఆ జట్టు మాజీల్లో కొందరు మాత్రం భారత్ ప్రస్తావన తీసుకురాకుండా ఉండలేరు. తాజాగా బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టులో పాక్‌ను ఓడించింది. ఈ క్రమంలో తమ జట్టు ఓడిపోవడానికి పరోక్షంగా టీమ్‌ఇండియానే కారణమని మాజీ క్రికెటర్ రమీజ్ రజా వ్యాఖ్యానించాడు. అలాగే తమ జట్టు ఎంపికపైనా తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్లుగా పాక్ క్రికెట్‌ను నాశనం చేస్తున్నారని మరో మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ వ్యాఖ్యానించాడు. "పాక్ జట్టు ఎంపికలో లోపాలు ఉన్నాయి. స్పిన్నర్ లేకుండా బరిలోకి దిగడం సరైంది కాదు. మా ఫాస్ట్ బౌలర్లపై ఉన్న రెప్యుటేషన్ కూడా క్రమంగా తగ్గిపోతోంది. వారి ఆత్మవిశ్వాసం నశించిపోతోంది. గత ఆసియా కప్‌లో మా పేసర్లపై భారత్ ఆధిపత్యం ప్రదర్శించింది. సీమింగ్‌కు అనుకూలంగా మారిన పిచ్‌లపైనే పాక్ బౌలర్లు ఇబ్బందిపడ్డారు. ఆ తర్వాత ఇతర జట్లూ మా బౌలింగ్‌ను సలువుగా ఆడేస్తున్నాయి. అప్పటినుంచి వారి వేగం తగ్గిపోయింది. నైపుణ్యం కూడా మరింత మెరుగవ్వాలి. తొలి టెస్టులో మా బౌలర్ల కంటే బంగ్లా పేసర్లు నాణ్యమైన ప్రదర్శన చేశారు. కెప్టెన్ షాన్ మసూద్ ఇప్పుడు ఓటమి బాధలో ఉన్నాడు. ఇలాగేఉంటే ఆస్ట్రేలియా పిచ్ పరిస్థితుల్లో మరింత కఠిన సవాల్ ఎదురుకానుంది. బంగ్లా వంటి టీమ్ చేతిలో స్వదేశంలోనే ఓడిపోవడం మరింత బాధాకరం. పిచ్ పరిస్థితులను సరిగ్గా అర్థం చేసుకోవడంలో మసూద్ విమర్శల పాలయ్యాడు. కేవలం కెప్టెన్‌గానే కాకుండా.. బ్యాటర్‌గానూ మెరుగు కావాల్సిన అవసరం ఉంది" అని రమీజ్ రజా వ్యాఖ్యానించాడు.

**రిజ్వాన్ ఆడాడు కాబట్టే.. : అక్మల్**

"మహ్మద్ రిజ్వాన్ రెండో ఇన్నింగ్స్‌లోనూ హాఫ్ సెంచరీ సాధించాడు. అలా కాకుండా ఉంటే పాక్‌కు ఇన్నింగ్స్ తేడాతో ఘోర ఓటమి ఎదురయ్యేది. గత ఐదేళ్లుగా మా జట్టు ఏమీ నేర్చుకోలేదు. జింబాబ్వేతోనూ మ్యాచుల్లో ఓడిపోయారు. గత ఆసియా కప్, వన్డే ప్రపంచ కప్ నుంచి త్వరగా బయటకొచ్చారు. టీ20 ప్రపంచ కప్‌లోనూ అదే పరిస్థితి. పాక్ క్రికెట్ పూర్తిగా అపహాస్యమైంది. స్వదేశంలో అల్లర్లు జరుగుతూ.. బంగ్లా ఆటగాళ్లు చాలా కఠిన పరిస్థితుల్లో ఉన్నారు. అలాంటప్పుడు కూడా బంగ్లా బ్యాటర్లు చూపిన తెగువ అద్భుతం. టెస్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. పాక్ క్రికెట్ పతనాన్ని బాహ్య ప్రపంచానికి తెలియజేశారు. మా బ్యాటర్లు క్లబ్ క్రికెట్‌లో ఆడినట్లు ఆడారు. అలా అనడం కూడా పొరపాటే. క్లబ్ క్రికెటర్లే మెరుగ్గా ఆడతారు. గెలుద్దామనే ఆలోచనే లేకుండా పోయింది. డ్రెస్సింగ్ రూమ్‌లో నవ్వుతూ ఎలా ఉండగలిగారో అర్థం కావడం లేదు. తమను ఎవరూ అడగరని వారికీ తెలుసు. విజయం సాధించిన బంగ్లా జట్టును అభినందించకుండా ఉండలేం" అని కమ్రాన్ తెలిపాడు.

# జమ్మూకశ్మీర్‌లో బీజేపీకి అవకాశాలున్నాయా ?



న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక రాజ్యాంగం రద్దు చేసేసిన ఇండియాలో సంపూర్ణంగా కలిపేసుకున్న తర్వాత తొలి సారి అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరుగుతున్న ఎన్నికలు ఇవి. 2018లో అసెంబ్లీ రద్దయిన తర్వాత ఇప్పటి వరకూ అక్కడ రాష్ట్రపతి పాలనే ఉంది. కాశ్మీర్ ఎన్నికల నిర్వహణ సవాలే. అయినా ఈసీ లోక్ సభ ఎన్నికలు నిర్వహించింది. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సిద్ధమయింది. ఫరూక్ అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని పోటీ చేస్తోంది. సోమవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభమవుతోంది. కాంగ్రెస్ , నేషల్ కాన్ఫరెన్స్ 2008లో కలసి పోటీ చేసి విజయం సాధించాయి. తర్వాత విడిపోయాయి. మరో ప్రధాన పార్టీ పీడీపీగా ఉంది. గతంతో బీజేపీ పీడీపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. మహబూబా ముఫ్తీకి సీఎం పదవి ఇచ్చింది. హిందూ వర్గాల్లో పట్టు సాధించేందుకు బీజేపీ గట్టి ప్రయత్నాలు చేసింది. లోక్‌సభ ఎన్నికలలో జమ్మూలోని ఉధంపూర్, జమ్మూ లోక్ సభ సీట్లను గెల్చుకుంది. శ్రీనగర్, అనంత నాగ్, రాజౌరి లోక్ సభ స్థానాల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాశ్మీర్ లోయలోని బారాముల్లా నుంచి జైల్లో ఉన్న వేర్పాటు వాద నేత ఎంపీగా గెలవడం సంచలనంగా మారింది. లోక్‌సభ ఎన్నికలలో వచ్చిన ఓట్ల ప్రకారం చూస్తే నేషనల్ కాన్ఫరెన్స్ 36 చోట్ల, బిజెపి 29 అసెంబ్లీ స్థానాల్లో ఆధిక్యత చూపిస్తోంది. పీడీపీ ఐదు, కాంగ్రెస్ ఏడు చోట్ల ఆధిక్యత చూపించాయి. వేర్పాటు వాద శక్తులకు బలం పెరగకూడదంటే.. బీజేపీని గెలిపించాలన్న నినాదాన్ని అంతర్గతంగా తీసుకెళ్తున్నారు. కశ్మీర్ లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తేనే మళ్లీ వివాదాలు ఏర్పడకుండా ఉంటాయని.. బయట అభిప్రాయం ఉంది. మరి కశ్మీర్ ప్రజలు ఏమనుకుంటున్నారో త్వరలో తేలనుంది.

# సౌదీ అరేబియా ఎడారిలో చిక్కుకుని తెలంగాణ వాసీ మృతి



హైదరాబాద్ : ఉపాధి కోసం సౌదీ అరేబియా వెళ్లిన తెలంగాణ యువకుడు మృతి చెందాడు. సౌదీ అరేబియాలోని రబ్ అల్ ఖలీ అనే ఎడారిలో చిక్కుకుని 27 ఏళ్ల షెహజాద్ ఖాన్ అనే వ్యక్తి మృతి చెందాడు.ఆ ఎడారిలో దారితప్పి..ఎటు వెళ్లాలో తెలియక.. మరోవైపు తాగేందుకు నీరు, తినేందుకు ఆహారం లేక ఐదు రోజులుపాటు నరకయాతన అనుభవించి అత్యంత దయనీయ స్థితిలో చనిపోయాడు. వివరాల్లోకెళ్తే.. కరీంనగర్‌కి చెంఇన 27 ఏళ్ల షెహజాద్ ఖాన్ బతుకుదెరువు కోసం సౌదీ అరేబియా వెళ్లాడు. అక్కడ టెలికమ్యూనికేషన్స్ కంపెనీలో మూడేళ్లుగా పనిచేస్తున్నాడు. తన డ్యూటీలో భాగంగా ఐదు రోజల క్రితం తన సహోద్యోగి అయిన సూడాన్ వాసితో కలిసి ఓ ప్రాంతానికి వెళ్లాడు. కానీ వారు వెళ్లే సమయంలో జీపీఎస్ సక్రమంగా పనిచేయలేదు.జీపీఎస్ పనిచేయకపో వడంతో వారిద్దరూ దారి తప్పిపోయారు. వారు వెళ్లాల్సిన గమ్యస్థానానికి కాకుండా ప్రపంచంలోనే అత్యంత ప్రమాదక రమైన రుబా అల్ ఖలీ అనే ఎడారికి చేరుకున్నారు. ఎటు వెళ్లాలో తెలియక వాహనాన్ని అలాగే పోనిస్తూ ఉండగా అందులో పెట్రోల్ అయిపోయింది. తాము దారితప్పామనే విషయం మేనేజ్‌మెంట్‌కు చెబుదామన్నా కూడా ఇద్దరి మొబైల్స్ స్విచ్ఛాఫ్ అయ్యాయి. నాలుగు దేశాల్లో విస్తరించి ఉన్న రుబా అల్ ఖలీ ఎడారిని అత్యంత ప్రమాదకరమైన ఎడారిగా చెబుతుంటారు.దీంతో జనావాసాలు ఉన్న చోటుకు నడుచుకుంటూ అయినా వెళ్లిపోదామని షహబాద్ ఖాన్, అతని సహచరుడు అనుకున్నప్పటికీ.. ఎటుచూసినా ఎడారే కనబడటంతో ఏం చేయాలో పాలుపోలేదు. దీంతో తమను ఆ దేవుడు కాపాడకపోతాడా అని అక్కడే ఎడారిలో నమాజ్ చేసుకుంటూ ఉండిపోయారు. ఈ క్రమంలో పైన ఎండ, కింద ఇసుక వేడితో వాళ్లు డీహైడ్రేషన్‌కు గురయ్యారు. తాగేందుకు నీరు, తినడానికి అహారం లేక అక్కడే ప్రాణాలొదిలారు.సర్వీస్ కోసం వెళ్లిన ఇద్దరు ఉద్యోగులు కనిపించకుండా వెళ్లారని యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు ఎడారిలో వారి వాహనం పక్కనే విగతజీవులుగా ఉన్న వారిద్దరినీ గుర్తించారు పోలీసులు. ఈ విషయాన్ని బాధితుడి కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో ఒక్కసారిగా ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఇదే ఫైనల్ కాదు.. హిజ్బుల్లాకి ఇజ్రాయిల్ పీఎం వార్నింగ్..



న్యూఢిల్లీ : ఇజ్రాయిల్, లెబనాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఈ రోజు ఉదయం ఇజ్రాయిల్ లెబనాన్‌లోని హిజ్బుల్లా మిలిటెంట్లపై వైమానిక దాడితో విరుచుకుపడింది. మరోవైపు హిజ్బుల్లా కూడా ఇజ్రాయిల్ ఉత్తర భాగంపై రాకెట్లు , డ్రోన్లతో దాడులు చేసింది. అయితే, హిజ్బుల్లా దాడుల్ని సమర్థవంతంగా అడ్డుకున్నట్లు ఇజ్రాయిల్ తెలిపింది. ఇదిలా ఉంటే ఆదివారం జరిగిన దాడి చివరిది కాదని ఇజ్రాయిల్ పీఎం బెంజమిన్ నెతన్యాహూ లెబనాన్, హిజ్బుల్లాను హెచ్చరించారు. లెబనాన్‌లో జరిగిన దాడులు "చివరి మాట కాదు" అని నెతన్యాహూ హెచ్చరించింది. మేము హిబ్బుల్లాని దెబ్బకొట్టామని ఆయన చెప్పారు. ఉత్తరాన ఉన్న తమ నివాసితులను సురక్షితంగా రక్షించేం దుకు, ఇదే చివరి దాడులు కావని మేము వీటిని పునరావృతం చేస్తామని నెతన్యాహూ తన కేబినెట్ సమావేశంలో అన్నారు. ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ వేలాది షార్ట్ రేంజ్ రాకెట్లను ధ్వంసం చేసిందని, ఇవన్ని గెలీలీలోని ఇజ్రాయిల్ పౌరులకు, బలగాలకు హాని కలిగించేందుకు ఉద్దేశించివే అని చెప్పారు. అంతకుముందు "ఇజ్రాయిల్‌కి ఎవరు హాని కలిగించాలని చూస్తారో, వారిని మేము హాని కలిగిస్తాం" అని నెతన్యాహూ హెచ్చరించారు.ఇజ్రాయిల్‌లోని వ్యూహాత్మక లక్ష్యాలపై దాడులు చేసేందుకు హిజ్బుల్లా సిద్ధం చేసుకున్న అన్ని డ్రోన్లను ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ అడ్డగించినట్లు నెతన్యాహూ చెప్పారు. అయితే, మీడియా రిపోర్టుల ప్రకారం, టెల్ అవీవ్‌లోని ఇజ్రాయిల్ గూఢచార సంస్థ మొస్సాద్ టార్గెట్‌గా దాడులు జరపాలని హిజ్బుల్లా భావించినట్లు చెప్పింది.

# ఏపీ అభివృద్ధిలో పవన్ మార్క్



అమరావతి : జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాన్ పాలనలో వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తనదైన మార్క్ వేస్తున్నారు. అభివృద్ధి దిశగా ఏపీని నడిపే ప్రయత్నం చేస్తున్నారు.డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ తన బాధ్యతల్ని పర్‌ఫెక్ట్ గా నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నారు. పవన్ కల్యాణ్ తనకు కేటయించిన అటవీ , పంచాయతీరాజ్, పర్యావరణ శాఖల విషయంలో తనదైన ముద్ర వేసేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన వేరే విషయాలపై దృష్టి పెట్టకుండా పూర్తిగా తన శాఖ పైనే దృష్టి కేంద్రీకరించారు. ఆ డిఫరెన్స్ ఆయా శాఖల పనితీరులో స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో మరింత ముందుకు రాష్ట్రాన్ని తీసుకువెళతామని పవన్ ఇప్పటికే స్పష్టం చేశారు.

**ఒకేసారి గ్రామసభలు..**

పవన్‌కల్యాణ్ తన శాఖ పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సారి గ్రామ సభల్ని నిర్వహించి రికార్డు సృష్టించేలా చేశారు. తద్వారా గ్రామ సమస్యలను తెలుసుకునేందుకు అవకాశం లభించింది. గ్రామంలోని ప్రజలందరూ భాగస్వాములయ్యేలా చేశారు. సమస్యలను అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి వచ్చేలా చేశారు. అలాగే ఆగష్టు 15ను పరస్కరించుకుని రాష్ట్రంలోని అన్ని పంచాయతీలకు నిధులు విడుదల చేశారు. ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా వన మహోత్సవానికి సిద్ధమయ్యారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

**యువత భాగస్వాములయ్యేలా...**

ఏపీలో 30వ తేదిన జరగనున్న వనమహోత్సవంలో యువత భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. వారి భాగస్వామం ఉంటే ఎటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలనైనా చేయవచ్చని పవన్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి జరిగిన ఎన్నికల్లో జనసేనలో యువత భాగస్వామ్యం వల్లే వందశాతం స్ట్రైక్ రేట్ సాధించడంతో ఆ నమ్మకం అలాగే కొనసాగనుంది. నగర వనాల అభివృద్ధి కోసం ప్రతిగ్రామం, పట్టణం, నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేడుకలా చేయనున్నారు. ఇప్పటికే నగరాలు, పట్టణ ప్రాంతాల్లో నగర వనాల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా 11 మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీల పరిధిలో నూతనంగా వనాలను అభివృద్ధిచేయనున్నారు. రాష్ట్రంలో పస్తుతం 50 నగర వనాల అభివృద్ధికి చకచకా పనులు కొనసాగుతున్నాయి. వీటిని వేగంగా పూర్తి చేయనున్నారు.

# నిమిషాల్లో డబ్బు డబుల్.. ఐపీవో లిస్టింగ్ రచ్చ, మీరూ బెట్ వేశారా?




అమరావతి : మార్కెట్లోకి అడుగుపెట్టిన రెండు ఐపీవోలు ఇన్వెస్టర్లకు భారీ లాభాలను తెచ్చిపెట్టాయి. దీంతో పండుగ రోజున బెట్టింగ్ వేసిన పెట్టుబడిదారులు సంతోషంలో ఉన్నారు.డబ్బును దాదాపు డబుల్ కావటంతో అందరి దృష్టి ఈ ఐపీవోపై ఉంది.ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నది ఫోర్కాస్ స్టూడియో కంపెనీ ఐపీవో గురించే. మార్కెట్‌లో కంపెనీ షేర్లు బలమైన లిస్టింగ్‌ను నమోదు చేశాయి. ఈ క్రమంలో లిస్టింగ్ రోజున ఇష్యూ ధరతో పోలిస్తే కంపెనీ షేర్ల ధర రెండింతలు కావటంతో పెట్టుబడిదారులు మ్నొదటి రోజే తమ పెట్టుబడి సొమ్మును రెట్టింపు చేసుకున్నారు. అలాగే లిస్టింగ్ తర్వాత సైతం మార్కెట్లో కంపెనీ షేర్ల కొనుగోలుకు డిమాండ్ భారీగా కనిపించింది.ఎన్ఎస్ఈ ఎస్ఎమ్ఈ కేటగిరీలో వచ్చిన ఫోర్కాస్ స్టూడియో స్టాక్ మార్కెట్‌లో అద్భుతమైన లిస్టింగ్ ద్వారా పెట్టుబడిదారులను ధనవంతులను మార్చేసింది. వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఒక్కో షేరుకు అప్పర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.80 వద్ద విక్రయించగా.. నేడు మార్కెట్లో 90 శాతం ప్రీమియం ధర వద్ద ఒక్కో షేరు రూ.152 రేటుకు మార్కెట్లో జాబితా అయ్యాయి. అలాగే అద్భుతమైన లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్ తాకి రూ.159.60 రేటుకు ఎగబాకాయి.ఈ క్రమంలో కంపెనీ ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.77-80గా ఉంచింది. ఐపీవోలో పాల్గొనేందుకు రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఆగస్టు 19 నుంచి ఆగస్టు 21 వరకు అవకాశం కల్పించబడింది.

# టీటీడీపీ పగ్గాలు ఆయనకే.. చంద్రబాబు షాకింగ్ డెసిషన్!



హైదరాబాద్ : తెలంగాణ టిడిపిలో సమీకరణలు మారుతున్నాయి.పార్టీలో చేరికలు పెరిగే అవకాశం ఉంది.ఇప్పటికే మాజీ మంత్రి బాబూ మోహన్ పార్టీలో చేరికకు రంగం సిద్ధమైంది.ఏకంగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కు పసుపు రంగు చొక్కా తో వచ్చిన ఆయన చంద్రబాబుతో భేటీ అయ్యారు. త్వరలో ఆయన పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు రాజకీయ ఊగిసలాటలో ఉన్న ఓ ఎమ్మెల్యే సైతం టిడిపి వైపు చూస్తున్నట్లు సమాచారం. చాలామంది ఇతర పార్టీ నాయకులు సైతం తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది. ఈ తరుణంలో తెలంగాణలో పార్టీని నడిపించేందుకు సరైన నాయకుడు అవసరం. గత కొద్దిరోజులుగా తెలంగాణలో టిడిపి అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. అయితే బీసీలకు ఆ పదవి ఇవ్వడం ద్వారా తెలంగాణలో పార్టీని బతికించాలని చంద్రబాబు ప్లాన్. గతంలో కాసాని జ్ఞానేశ్వర్ కు అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు చంద్రబాబు. ఆయన చురుగ్గానే పనిచేశారు. కానీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు టిడిపి దూరం కావడంతో కాసాని జ్ఞానేశ్వర్ అలిగారు. బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేశారు. కానీ గెలవలేకపోయారు. ప్రస్తుతం ఆయన కెసిఆర్ పార్టీకి అంటీ ముట్టనట్టుగా ఉన్నారు. చంద్రబాబు పిలిస్తే మళ్లీ టిడిపిలోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు చంద్రబాబుకు సైతం సంకేతాలు అందినట్లు సమాచారం. త్వరలో కాసాని జ్ఞానేశ్వర్‌కు పార్టీలోకి రప్పించి పగ్గాలు అప్పగిస్తారు అన్నది ఒక ప్రచారం నడుస్తోంది.

**అక్కడి పార్టీ శ్రేణులతో సమావేశం**

నిన్ననే తెలంగాణ పార్టీ శ్రేణులతో చంద్రబాబు సమావేశం అయ్యారు. పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ టిడిపిలో అన్ని కమిటీలను రద్దు చేశారు. త్వరలో రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి గ్రామస్థాయి కమిటీల వరకు ఎంపిక చేస్తామని ప్రకటించారు. తెలంగాణలో టిడిపి క్యాడర్ చెక్కుచెదరలేదని.. కానీ నడిపించే నాయకత్వం లేకపోవడం వల్లే పార్టీకి ఈ పరిస్థితి వచ్చిందని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే బలమైన నాయకుడి కోసం అన్వేషిస్తున్నారు.


**ఆ ముగ్గురు ఆశావహులు**

వాస్తవానికి నెల రోజుల కిందటే తెలంగాణ టిడిపి అధ్యక్ష పదవి భర్తీ చేస్తారని ప్రచారం జరిగింది. ప్రధానంగా అరవింద్ గౌడ్ పేరు వినిపించింది. ఈయన సీనియర్ నేత దేవేందర్ గౌడ్ మేనల్లుడు. పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగుతున్నారు. ఇతర పార్టీల నుంచి పిలుపు వచ్చినా విడిచి వెళ్లలేదు. మరోవైపు బి. నరసింహులు, నర్సిరెడ్డి సైతం పార్టీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. అయితే ఈ ముగ్గురిలో ఒకరికి ఉపాధ్యక్ష పదవి ఇచ్చి.. మిగిలిన ఇద్దరినీ పొలిట్ బ్యూరోలోకి తీసుకుంటారని ప్రచారం సాగుతోంది.

**కాసాని జ్ఞానేశ్వర్ వైపు మొగ్గు**

ఇప్పుడున్న పరిస్థితుల్లో కాసాని జ్ఞానేశ్వర్ అయితే పార్టీ అభివృద్ధి సాధ్యమని చంద్రబాబు భావిస్తున్నారు. జ్ఞానేశ్వర్ బలమైన బీసీ నేత. ఆర్థికంగా కూడా బలమైన వారే. బీసీ సంఘాల్లో పనిచేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆయనకు పరిచయాలు ఉన్నాయి. ఆయనకు పగ్గాలు అప్పగిస్తే పార్టీకి పూర్వవైభవం ఖాయమని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే కాసాని జ్ఞానేశ్వర్ ను వీలైనంతవరకు పార్టీలోకి రప్పించి పగ్గాలు అప్పగించాలని చంద్రబాబు భావిస్తున్నారు. త్వరలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో త్వరగా నిర్ణయాలు తీసుకునే అవకాశాలు అయితే స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# భారత్‌లో కార్లు పేరుకుపోతున్నాయ్.. ఇది సంక్షోభానికి సూచికలా



అమరావతి : కార్ల పరిశ్రమ సంక్షోభంలో చిక్కుకుంటున్నదా? దేశంలో అమ్ముడుపోకుండా డీలర్ల వద్దే లక్షల సంఖ్యలో కార్లు పడి ఉండటం గమనిస్తే అవుననే అంటున్నారు ఆటో మొబైల్ నిపుణులు.కార్లు, ఎస్ యూవీల అమ్మకాలు గణనీయంగా మందగించాయి. దేశ వ్యాప్తంగా డీలర్ల వద్ద అమ్ముడుపోకుండా పడి ఉన్న కార్ల విలువ ప్రస్తుతం రూ.73 వేల కోట్ల విలువైన 7 లక్షలకు పైగా అమ్ముడుపోని కార్లు ఉన్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ తెలిపింది.జులై ప్రారంభంలో 65-67 రోజులుగా ఉన్న వాహనాల నిల్వ వ్యవధి ప్రస్తుతం 70-75 రోజులకు పెరిగిందని చెప్పింది. అమ్మకాలు తగ్గడమే దీనికి కారణమని ఆటోమొబైల్స్ అసోసియేషన్ అధ్యకుడు మనీష్రాజ్ సింఘానియా అన్నారు. ఇది డీలర్ స్థిరత్వానికి ప్రమాదాన్ని కలిగిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.అమ్మకానికి కార్లు ఉన్నా.. ఆకర్షణీయ డిస్కౌంట్లు ఇస్తున్నా 62 రోజుల నుంచి 67 రోజుల ఆల్ టైం హై ఇన్వెంటరీని ప్యాసింజర్ వెహికల్స్ ఎదుర్కొంటున్నాయి. లోక్ సభ ఎన్నికల తర్వాత అమ్మకాలు పుంజుకుంటాయని తొలుత భావించారు. దానికి ఆశాజనక రుతుపవన సీజన్ కూడా తోడైంది. అయినా కూడా వారాల తరబడి వాహనాలు డీలర్లే వద్దే ఉంటున్నాయి. వర్షాకాలంలో వాహనాలు అమ్మకాల తగ్గడం కూడా కార్ల పోగు పడటానికి కారణంగా అంచనా వేస్తున్నారు.అమ్ముడుపోని కార్లు ఏడు లక్షల వరకు ఉంటాయని మనీశ్ రాజ్ సింఘానియా తెలిపారు. ఒక్కోటి సగటున 9.5 లక్షల రూపాయలు అనుకున్నా గత రెండు నెలల్లో రూ.77 వేల కోట్ల విలువైన కార్లు పేరుకుపోయాయని తెలిపారు. జూన్ నెలలో మొత్తం హోల్ సేట్ డిస్పాచెస్ 341000 యూనిట్లు ఉన్నాయి. అంటే నాలుగు శాతం ఎక్కువ. కానీ.. వాస్తవంగా అమ్మకాలు(వాహన రిజిస్ట్రేషన్లు) 281600 యూనిట్లే. ఉత్పత్తికి మార్కెట్ డిమాండ్ కు మధ్య ఉన్న వ్యత్యాసం ఏ స్థాయిలో ఉందో ఈ లెక్కలు చెబుతున్నాయి. మరోవైపు బ్యాంకులు కూడా రిస్క్ తీసుకునేందుకు సిద్ధంగా లేవని.. మంచి సిబిల్ స్కోర్ ఉంటేనే రుణాలు మంజూరు చేస్తున్నాయని.. అందువల్లే డిమాండ్ ఉండటం లేదని ముంబయికి చెందిన ఓ డీలర్ అభిప్రాయపడ్డారు.

# ఆయనపై తాడిపత్రి నియోజకవర్గ బహిష్కరణ వేటు.. నెరవేరిన జేసీపీ ఆర్ డిమాండ్



అనంతపురం: వైసీపీ నాయకుడు, అనంతపురం జిల్లా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి ఊహించని దెబ్బే తగిలింది. ఆయనపై జిల్లా ఎస్పీ జగదీశ్ నియోజకవర్గ బహిష్కరణ వేటు వేయడం ఆ పార్టీ వర్గాలను షాక్ కు గురిచేసింది.తాము అనుమతి ఇచ్చే వరకు నియోజకవర్గంలోకి అడుగు పెట్టడానికి వీల్లేదని ఎస్పీ తేల్చి చెప్పారు. ఈ మేరకు పెద్దారెడ్డి ఇంటికి నోటీసులు పంపించారు. దీంతో తాను తాడిపత్రికి వెళతానని, అక్కడి నుంచే రాజకీయాలు చేస్తానని పెద్దారెడ్డి చేసిన ప్రతిజ్ఞకు బ్రేక్ పడినట్లయింది. ఎస్పీ నోటీసులను ఆయన ఎలా ఎదుర్కొంటారో చూడాల్సి ఉంది.

**మాట నెగ్గించుకున్న జేసీపీ ఆర్**

పెద్దారెడ్డిని తాడిపత్రి నుంచి, చివరికి జిల్లా నుంచి కూడా బహిష్కరించాలని టీడీపీ మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. పెద్దారెడ్డి తాడిపత్రిలో అడుగుపెడితే పంచె ఊడదీసి కొడతామని కూడా నెలరోజుల క్రితం ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరిక చేశారు. అందుకు తగ్గట్టు మరుసటి రోజే పెద్దారెడ్డి తాడిపత్రిలో ప్రత్యక్షం కావడం ద్వారా పరోక్షంగా జేసీకి సవాల్ విసిరారు. ఘర్షణలేమైనా తలెత్తుతాయేమోననే ఉద్దేశంతో పోలీసులు ఆయనను బలవంతంగా అనంతపురానికి తీసుకువచ్చి వదిలిపెట్టి వెళ్లిపోయారు. అనంతరం ఆయన అప్పటి ఎస్పీని కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. బయట మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తాడిపత్రి ఏమైనా జేసీ కుటుంబ జాగీరా అని ప్రశ్నించారు. తాడిపత్రికి వెళతా.. అక్కడినుంచే రాజకీయాలు చేస్తానని కూడా స్పష్టం చేశారు. తాజాగా నాలుగు రోజుల క్రితం తిరిగి తాడిపత్రికి వెళ్లారు. దీంతో అక్కడ ఘర్షణలు తలెత్తాయి. వైసీపీ నాయకుడు కందిగోపుల మురళి ఇంటికి దుండగులు నిప్పంటించారు. రెండు వాహనాలను ధ్వంసం చేశారు. పెద్దారెడ్డి ఇంటిపై కూడా రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు పెద్దారెడ్డిని తిరిగి అనంతపురానికి తీసుకువచ్చి వదిలిపెట్టారు.

**పెద్దారెడ్డికి బాసటగా నిలిచిన పలువురు వైసీపీ నేతలు**

ఈసారి పెద్దారెడ్డికి బాసటగా పలువురు వైసీపీ నేతలు నిలిచారు. అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి, మాజీ మంత్రి శంకర నారాయణ తదితరులు పెద్దారెడ్డితో వెళ్లి ఎస్పీని కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఒక మాజీ ఎమ్మెల్యేకి తన నియోజకవర్గంలో అడుగుపెట్టే అవకాశమే టీడీపీ కూటమి ప్రభుత్వం ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే తామంతా కలిసి వెళ్లి తాడిపత్రిలో ఆయనను దిగబెట్టి వస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ సైతం ఒక మాజీ ఎమ్మెల్యేకి తన నియోజకవర్గంలో అడుగుపెట్టే అవకాశం లేదంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉన్నట్టా లేక రెడ్ బుక్ రాజ్యాంగం అమల్లో ఉన్నట్టా అని ప్రశ్నించారు. ఎంతమంది బాసటగా నిలిచినా బహిష్కరణ వేటు పడకుండా పెద్దారెడ్డిని కాపాడలేకపోయారు.

**బహిష్కరణకు కారణమేమిటి?**

తాడిపత్రిలో పోలింగ్ రోజు, అనంతరం జరిగిన ఘర్షణలకు పెద్దారెడ్డి ప్రధాన కారకుడు. వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణలు కొనసాగుతున్న క్రమంలో ఇరు వర్గాల నేతలను తాడిపత్రి నుంచి బయటకు పంపించేశారు. పలు కేసులు నమోదు చేశారు. కొంతకాలం తర్వాత కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. పోలీసులకు జామీను ఇచ్చిన 15 రోజుల తర్వాత మాత్రమే తాడిపత్రిలో అడుగుపెట్టే అవకాశముంది. అయితే జామీను తీసుకోకుండా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేది పెద్దారెడ్డి ఆరోపణ. తాను ఓడినా గెలిచినా ఫ్యాక్షన్ చేస్తానని పెద్దారెడ్డి గతంలో ప్రకటన చేసినందున ఆయనను జిల్లా నుంచి బహిష్కరించాలని జేసీ ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేస్తూ వచ్చారు. వైసీపీ హయాంలో టీడీపీ నాయకుడు పొట్టి రవిని అయిదేళ్లపాటు రాష్ట్రం నుంచి బహిష్కరించిన విషయాన్ని ఉదహరించారు. మొత్తం మీద అనుమతి లేకపోయినా తరచూ తాడిపత్రిలో అడుగుపెడుతూ అల్లర్లకు ఉసిగొలుపుతున్నారనేది ఆయనపై వేటుకు ప్రధాన కారణం.తాడిపత్రి మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు చేసిన హెచ్చరిక కూడా ఇందుకు కారణమేనని చెప్పవచ్చు. అనంతపురంలో ఎస్పీని కలిసిన వైసీపీ నేతలందరి ఇళ్ల వద్ద 29వ తేదీ ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి, అస్మిత్ రెడ్డి సహా మా అందరిపైనా లెక్కకు మిక్కిలిగా తప్పుడు కేసులు నమోదు చేయించిన నరరూప రాక్షసుడికి మద్దతుగా నిలుస్తారా అని వారు ప్రశ్నించారు. దీన్ని నిరసిస్తూ తాము 29న ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.

## Rahul Gandhi Blasts PM Modi, Says 'Implement Or You Will See India's Next PM Do It'

As the heated debate over the caste census takes centre stage in Indian politics, Congress leader Rahul Gandhi on Sunday urged Prime Minister Narendra Modi to promptly address the nation's demand for a caste census, warning that if he does not, the next Prime Minister will undertake it.He further claimed that soon 90 per cent of Indians will support the caste survey.Referring to India Today's 'Mood of The Nation' survey, Gandhi, Rahul Gandhi stated on social media platform X, "Modiji, if you think you can stop the caste census, you're dreaming-no power can prevent it now.""The order from Hindustan is clear: soon, 90% of Indians will support and demand a caste census. Implement it now, or you may see the next Prime Minister do so," added Gandhi.India Today's latest 'Mood of the Nation' (MOTN) survey, conducted by CVoter, shows that 74 per cent of respondents now support a caste census, a notable rise from 59 per cent in February 2024. Rahul Gandhi has been a strong advocate for a nationwide caste census, particularly emphasised during the 2024 Lok Sabha election campaign. His push for the census continues as the Congress leader's commitment to the issue remains strong, reflecting the promise made in the party's election manifesto.Earlier, Gandhi had accused Prime Minister Narendra Modi of attempting to replicate the model of kings and emperors.At the "Samvidhan Samman Sammelan" in Prayagraj on Sunday, Gandhi stated, "Ninety per cent of people are excluded from the system. They have skills and knowledge but lack connections. That is why we are advocating for a caste census.""For the Congress, the caste census is the foundation of policy making. It is a tool for policy making. We cannot make policies in the reality of India without a caste census," he added.He emphasised the need for a caste census to determine the numbers and ensure the participation of various societal sections. Gandhi argued that the caste census is crucial for policy-making and is a foundational tool for Congress's policies, just as the Constitution serves as a framework and guide for the party.

## New Districts Announced For Ladakh By Home Ministry



The Ministry of Home Affairs has announced the creation of five new districts in the union territory of Ladakh, as stated by Home Minister Amir Shah on Monday.In a post on X, Shah emphasized that the formation of these new districts will enhance governance across every corner of Ladakh, bringing the benefits directly to the people's doorsteps.He credited this decision to Prime Minister Narendra Modi's vision of building a developed and prosperous Ladakh.The newly established districts are Zanskar, Drass, Sham, Nubra, and Changthang.Jammu & Kashmir Assembly Elections: BJP Kicks Off Poll Campaign With First List Of Candidates"In line with Narendra Modi's vision for a developed and prosperous Ladakh, the MHA has decided to establish five new districts in the union territory. These districts-Zanskar, Drass, Sham, Nubra, and Changthang-will strengthen governance and deliver benefits directly to the people. The Modi government is dedicated to creating ample opportunities for the residents of Ladakh," Shah wrote on X.

# Narendra Modi's popularity drops below 50% as Rahul Gandhi gains ground


The latest Mood of the Nation (MOTN) poll, released by India Today, provides a revealing snapshot of the political landscape in India post the June 4 general election results.While the Bharatiya Janata Party (BJP) continues to spearhead the National Democratic Alliance (NDA) government, its stronghold in the Lok Sabha has been significantly weakened, leading to its reduction to a minority.Conducted by C-Voter using Computer Assisted Telephone Interviewing (CATI), the survey engaged a massive sample size of 136,463 respondents. Out of these, 40,591 respondents were interviewed between July 15 and August 10, 2024, while 95,872 were surveyed over the past 24 weeks.



**Findings:**In a critical finding, Narendra Modi's popularity as the preferred Prime Minister has seen a decline, dipping below the 50% mark for the first time, now standing at 49%. In contrast, Rahul Gandhi's approval ratings have climbed, reaching 22%, making him the closest contender to the incumbent Modi. Notably, those who previously rated Modi as 'outstanding' have decreased by 7.3% since the last survey.Another revealing aspect of the survey pertains to the public's perception of the BJP's use of enforcement agencies. When asked if they believe the BJP misuses agencies like the Enforcement Directorate (ED), Central Bureau of Investigation (CBI), and the Income Tax Department, 46% agreed, while only 38% thought such practices were typical across all governments. This marks an increase from 43% last year to 46% this year, indicating growing skepticism. According to one of the political scientists and activist, the survey is described as "a valuable glimpse into the post-election mood of the nation." The expert highlighted economic challenges as the primary concerns, stating, "The economy continues to be the biggest pain point. Inflation may be down, but people can't manage household expenses. Unemployment is the supreme concern. People don't believe govt claims on employment."The rising unemployment, coupled with economic dissatisfaction, stands as one of the most significant criticisms against the current regime. Earlier, in February, MOTN polls indicated that 52% of respondents believed economic policies favored big businesses. This sentiment has now intensified, with 58% of respondents holding that view.

# SCBA Ex-President To Kapil Sibal Over Kolkata Rape-Murder Resolution

Former Supreme Court Bar Association (SCBA) President Adish Aggarwala has written to the current president and senior advocate Kapil Sibal warning him of a "no confidence motion" against him over the association's recent resolution condemning the Kolkata rape and murder.In his letter, Aggarwala has expressed serious concerns over a resolution related to the tragic rape and murder of a trainee doctor at Kolkata's RG Kar Medical College and Hospital. Aggarwala stated that this resolution was not officially approved by the SCBA's Executive Committee, making it invalid .Aggarwala also accused Sibal of using his position to undermine the gravity of the incident and of exhibiting a conflict of interest by representing the West Bengal government in related cases while making such statements."You have been representing the government of West Bengal in the related cases before Hon'ble Supreme Court. As a lawyer, you have every right to accept and argue cases. However, on August 21, 2024 you circulated a purported Resolution of the SCBA under your signature, describing the RG Kar Medical College incident as 'symptomatic malaise', and said the 'resolution' hoped that such incidents that have taken place throughout the country are not repeated," the letter read."The statement about the 'SCBA resolution' signed by you and printed on SCBA letterhead is mischievous, dangerous, insensitive and a grave injustice to the rape-murder victim and lakhs of doctors, trainees and students who are still on protest mode, demanding safe work environment," Aggarwala said in his letter.The letter demands that Sibal withdraw the resolution and issue a public apology within 72 hours. Failure to do so could lead to a no-confidence motion against Sibal.Aggarwala's letter criticises Sibal for his attempt to undermine the seriousness of the RG Kar Medical College case, which is



under serious scrutiny by the Supreme Court of India and the CBI.Several members of the Executive Committee (EC) of the SCBA have also expressed concern over a resolution issued by SCBA President Kapil Sibal regarding the RG Kar Medical College and Hospital incident. They allege that the resolution, dated August 21, 2024, was signed by Sibal and circulated on SCBA letterhead without being presented to or approved by the Executive Committee.

# What Sanjay Roy told CBI during polygraph test

Sanjay Roy, the main accused in the rape and murder of a trainee doctor in Kolkata's RG Kar Medical College and Hospital, reportedly claimed in the lie-detector test that the victim was already dead when he reached the seminar hall of the facility.Sanjay Roy was subjected to the polygraph test days after he claimed innocence in the rape and murder case.The lie detector test flagged several false and unconvincing answers, reported ToI, citing sources.The report said Sanjay Roy appeared unnerved and anxious during the lie-detector test.As the CBI confronted him with several pieces of evidence, he cited multiple alibis.He claimed the victim was already dead when he spotted her, the report said.Sanjay Roy claimed he ran away from the premises in fear.After the crime, according to the Kolkata police, Sanjay Roy had confessed to committing the rape and murder.



However, recently, he made a U-turn, claiming he was being framed and was innocent.

### What Sanjay Roy told jail guards

Sanjay Roy told the guards of the jail that he knew nothing about the rape and murder.On Friday last week, he made similar claims before the additional chief judicial magistrate (ACJM) court in Sealdah, saying he consented to the test to prove his innocence.The CBI and the police, however, found glaring inconsistencies in his claims of innocence. An officer told HT he had been trying to mislead investigators. The officer said he couldn't provide any explanation for the injuries to his face and his presence in the building at the time of the crime.The woman was found dead inside the seminar hall of the hospital. An autopsy revealed sexual assault and 25 injuries to her body, including private parts.The woman had gone to the room to rest amid her graveyard shift.The police saw Sanjay Roy entering the premises in the CCTV cameras at 4.03 am on August 9. They also found his Bluetooth headset at the crime scene.The psychoanalytic profiling of Sanjay Roy revealed he was a "pervert and severely addicted to pornography". He was also found to possess animal-like instincts.

రాయల్ జర్నలిజం
దృశ్య-శ్రావ్య దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా

Dolby ATMOS

## ముఫాసా ట్రైలర్.. మహేష్ సింహం కథ

డిస్నీ రూపొందిస్తున్న "ముఫాసా: ది లయన్ కింగ్" చిత్రానికి టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్ బాబు తన వాయిస్ అందించడం ఇప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. డిసెంబరు 20న ఈ చిత్రం తెలుగులో విడుదల కానుంది. తెలుగు ప్రేక్షకులకు ఈ సినిమాను మరింత దగ్గర చేయాలని డిస్నీ సంస్థ మహేష్ బాబును ముఫాసా పాత్రకు ఎంపిక చేసింది.ఇక ఫైనల్ గా సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. ముఫాసా ఒక రాజుగా తన గుంపును రాజ్యాన్ని కాపాడుకునేందుకు ఎలాంటి ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు అనే కథాంశంతో ఈ సినిమా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఆధిపత్యం, శత్రువుల మధ్య అడవిలో ఉండే రాజ సింహం అన్నిటికీ సిద్ధంగా ఉండాలి. ఇక మహేష్ ఆ సింహం పాత్రకు తన వాయిస్ తో సరైన న్యాయం చేశాడు.ముఫాస దారి తప్పి స్కార్ అనే టాకా ఫ్యామిలీలో చేరతాడు. ఇక అతనికి ఆ తరువాత ఆ కుటుంబంతో ఏర్పడిన అనుబంధం అలాగే రాజ్యాన్ని కాపాడుకోవాలి అనే ప్రయత్నం కూడా ఆకట్టుకుంటోంది. ట్రైలర్ లో అన్ని రకాల ఎమోషన్స్ ను హైలెట్ చేశారు. ఎంతైనా ముఫాసా బయటవాడే అన్నట్లు మిగతా సింహాలు దూరం పెడతాయి.ఇక అప్పుడప్పుడు ఈ చల్లని గాలి నా ఇంటి నుంచి వచ్చే జ్ఞాపకాలను గుర్తు చేస్తున్నాయి అంటూ మహేష్ చెప్పిన డైలాగ్ తో ట్రైలర్ కు బలం చేకూరింది. అడివికి ఒక్కడే రాజుగా ఉండాలి అని చూసిన శత్రువును ముఫాసా ఎలా ఎదుర్కొన్నాడు అనే అంశం కూడా హైలెట్ అవుతోంది.

## మహేష్ బాబు పైనే ఇస్మార్ట్ హీరో ఆశలు..!



2019లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో రామ్ కి గుడ్ టైమ్ స్టార్ట్ అయ్యిందని అంతా భావించారు. కానీ ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత ఆయన నుంచి వచ్చిన రెడ్, ది వారియర్, స్కంద సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డాయి. దాంతో మళ్లీ ఇస్మార్ట్ శంకర్ కాంబో పై ఆశ పెట్టుకుని డబుల్ ఇస్మార్ట్ ను చేశాడు. పూరి తో పాటు రామ్ పెట్టుకున్న ఆశలన్నీ కూడా అడియాశలు అయ్యాయి. డబుల్ ఇస్మార్ట్ డిజాస్టర్ గా మిగిలింది. రామ్ ఎలా కమిట్ అయ్యాడు, పూరి ఎలా ఈ సినిమాను తీశాడు అంటూ సినీ విశ్లేషకులు విమర్శలు చేశారు.వరుసగా నాలుగు సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో రామ్ నుంచి రాబోతున్న తదుపరి సినిమా ఏంటో అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి దర్శకుడు మహేష్ బాబు దర్శకత్వంలో రామ్ సినిమా ప్రారంభం అయ్యింది. షూటింగ్ కి ప్రస్తుతం ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం అందుతోంది. వచ్చే ఏడాదిలో వీరి కాంబో మూవీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. మాస్ ఆడియన్స్ కోసం అంటూ రామ్ ఇప్పటి వరకు వరుసగా సినిమాలు చేశాడు. కానీ అందులో ఏ ఒక్కటి విజయాన్ని సొంతం చేసుకోలేదు. అందుకే కాస్త క్లాస్ టచ్ తో ఉండే విధంగా మహేష్ బాబు దర్శకత్వంలో సినిమా చేయనున్నట్లు తెలుస్తోంది.రామ్ గతంలో చేసిన కొన్ని క్లాస్ సినిమాలు మంచి విజయాలను సొంతం చేసుకున్నాయి. ముఖ్యంగా నేను శైలజ, ఉన్నది ఒక్కటే జిందగీ, హలో గురు ప్రేమ కోసమే సినిమాలు విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో మరోసారి ఆ తరహా సినిమా చేయాలని నిర్ణయానికి వచ్చాడు. అందుకే మహేష్ బాబుతో అదే తరహా సినిమాను రామ్ చేస్తున్నాడని తెలుస్తోంది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం రామ్ మరో సినిమా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందే అవకాశాలు ఉన్నాయి. ఆ సినిమా ఫైనల్ అవ్వాల్సి ఉంది.మహేష్ బాబు దర్శకత్వంలో రామ్ చేయబోతున్న క్లాస్ మూవీ తప్పక విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రామ్ ఈ సినిమా పై చాలా ఆశలు పెట్టుకున్నాడు. వరుసగా నాలుగు ఫ్లాప్స్ తర్వాత చేస్తున్న సినిమా అవ్వడంతో ఒత్తిడి అనేది కామన్ గా ఉంటుంది. రామ్ కి కూడా ఆ ఒత్తిడి అనేది ఉండే ఉంటుంది. అయితే క్లాస్ అండ్ సెన్సిబుల్ సబ్జెట్ ను తీసుకోవడం వల్ల గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రామ్ సక్సెస్ అయ్యే అవకాశాలు ఉన్నాయని టాక్ వినిపిస్తుంది. మరి రామ్ ఆశలు నెరవేరి హిట్ కొట్టేనా చూడాలి.

## ప్రశాంత్ వర్మ పవర్ఫుల్ లైనప్.. కానీ ఏది ముందు?



హనుమాన్ మూవీతో పాన్ ఇండియా డైరెక్టర్ గా మారిపోయిన ప్రశాంత్ వర్మ నెక్స్ట్ లైన్ అప్ లో పెద్ద ప్రాజెక్ట్స్ ని సెట్ చేస్తున్నారు. అయితే వీటిలో ఏది ముందు మొదలుపెడతాడనే దానిపై ప్రస్తుతానికి ఎలాంటి క్లారిటీ లేదు. హనుమాన్ కి సీక్వెల్ గా జై హనుమాన్ సినిమాని ఇప్పటికే ప్రశాంత్ వర్మ స్టార్ట్ చేయాల్సి ఉంది. అయితే ఈ సినిమాలో హనుమంతుడి పాత్రకి స్టార్ హీరోని తీసుకోవాలని అనుకుంటున్నారు.ఆయన మైండ్ లో ఉన్న స్టార్ హీరోలు అయితే ప్రస్తుతం సినిమాలతో బిజీగా ఉన్నారు. వారు డేట్స్ అడ్జస్ట్ చేసి ఉంటే ఈపాటికే జై హనుమాన్ సినిమా షూటింగ్ కూడా మొదలు పెట్టేసేవాడు. క్యాస్టింగ్ ఖరారు కాకపోవడంతో ఈ సినిమా అప్డేట్ కోసం ప్రేక్షకులు వెయిట్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే మోక్షజ్ఞ డెబ్యూ మూవీ బాధ్యతని నందమూరి బాలకృష్ణ ప్రశాంత్ వర్మ చేతిలో పెట్టారు. ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించడానికి ప్రశాంత్ వర్మ రెడీ అవుతున్నాడు.ఇప్పటికే ఈ మూవీ స్టోరీలైన్ రెడీ అయినట్లు టాక్ వినిపిస్తోంది. అభిమన్యుడి క్యారెక్టర్ బేస్ చేసుకొని సూపర్ హీరో కథగానే ప్రశాంత్ వర్మ మోక్షజ్ఞ సినిమాని చేయబోతున్నాడని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాకి సంబందించిన అఫీషియల్ ఎనౌన్స్ మెంట్ త్వరలో వచ్చే అవకాశం ఉందంట. ఈ సినిమాకి నిర్మాత కూడా సిద్ధంగా ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. దీని తర్వాత డివివి దానయ్య నిర్మాణంలో దానయ్య తనయుడు దాసరి కళ్యాణ్ హీరోగా అధీరా అనే సినిమాని ఏడాది క్రితమే ఎనౌన్స్ చేశారు.ఇది సూపర్ హీరో మూవీగానే తెరకెక్కనుంది. నిజానికి హనుమాన్ తర్వాత ప్రశాంత్ వర్మ అధీరా సినిమాని స్టార్ట్ చేయాలని అనుకున్నారు. అయితే ఇప్పుడు మోక్షజ్ఞ డెబ్యూ బాధ్యత తనమీద ఉండటంతో అధీరా దర్శకత్వం తన అసిస్టెంట్ కి అప్పగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా నిర్మాణంలో ప్రశాంత్ వర్మ కూడా భాగస్వామ్యం కాబోతున్నారంట. ఈ భారీ ప్రాజెక్ట్స్ అన్నిటినీ ప్రశాంత్ వర్మ బ్యాక్ టూ బ్యాక్ చేయాల్సి ఉంది.అయితే ఈ సినిమాలకి సంబందించిన అప్డేట్స్ గురించి అయితే ప్రశాంత్ వర్మ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన రాలేదు. జై హనుమాన్ ముందు స్టార్ట్ చేస్తామని ఆ మధ్య ప్రకటించారు. అయితే తరువాత దానిని హోల్డ్ లో పెట్టి రణవీర్ సింగ్ తో సూపర్ హీరో మూవీస్ ప్లాన్ చేశారు. అది క్రియేటివ్ డిఫరెన్స్ వలన ఆగిపోయింది. తరువాత జై హనుమాన్ స్టార్ట్ చేస్తారని అనుకుంటే హీరో సెట్ అవ్వలేదు. ఇప్పుడు మోక్షజ్ఞ డెబ్యూ మూవీ స్టార్ట్ చేస్తాడని టాక్ ఉన్న ప్రకటన రాలేదు.

## సుందరకాండ టీజర్.. నారా రోహిత్ ఈసారి కామెడీగా..




ఇండస్ట్రీలో విభిన్నమైన కథలతో ఆడియెన్స్ లో మంచి గుర్తింపు అందుకున్న అతికొద్ది మంది హీరోలలో నారా రోహిత్ ఒకరు. అతను ఎలాంటి సినిమా చేసినా కూడా అందులో ఏదో ఒక డిఫరెంట్ పాయింట్ ఉంటుంది అని చెప్పవచ్చు. ఇక ఇప్పుడు తన 20వ చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సుందరకాండ టీజర్ ఇటీవల విడుదలైంది. ఈ సినిమాను వేంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు.సంతోష్ చినపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకల్లి సంయుక్తంగా సందీప్ పిక్చర్ ప్యాలెస్ పతాకంపై నిర్మిస్తున్నారు. టీజర్‌తోనే సినిమా పై మంచి ఆసక్తి కలిగించారు. సుందరకాండలో నారా రోహిత్ సిద్దార్థ్ అనే పాత్రలో కనిపించనున్నారు. పెళ్లి చేసుకునేందుకు సరైన అమ్మాయిని వెతికే అతను కొన్ని ప్రత్యేకమైన లక్షణాలున్న జీవిత భాగస్వామి కావాలని ఆశపడుతుంటాడు.అయితే వివాహయోగ్యంలో ఉండి పెళ్లి కాకపోవడం వల్ల సమాజం నుంచి వచ్చే ఒత్తిడిని, తన తల్లిదండ్రులకు భారంగా ఉన్నట్టు అనిపించే పరిస్థితులను ఎదుర్కొంటాడు. ఈ నేపథ్యంతో తెరకెక్కిన ఈ కథలో రోహిత్ పాత్ర వినోదాన్ని పంచుతుందని టీజర్ స్పష్టం చేస్తోంది. సిద్దార్థ్ పాత్రలో రోహిత్ సరైన టైమింగ్‌తో కామెడీ పండిస్తున్నాడు. ఈ పాత్ర నారా రోహిత్ కు కరెక్ట్ గా సెట్టయినట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది.ప్రధాన కథానాయికగా వృతీ వాఘని నటిస్తుండగా, శ్రీ దేవి విజయకుమార్ ఈ సినిమాతో తిరిగి వెండితెరపై కనిపించనున్నారు. మరోవైపు సీనియర్ నరేశ్ తండ్రి పాత్రలో కనిపించగా, వాసుకి ఆనంద్ కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. టీజర్ లో చూపించినట్టుగా, సినిమా మంచి ఎంటర్టైన్మెంట్ తో రాబోతున్నట్లు తెలుస్తోంది.దర్శకుడు వేంకటేష్ నిమ్మలపూడి సినిమాను పూర్తిగా వినోదభరితంగా తీర్చిదిద్దినట్లు కనిపిస్తోంది. ప్రదీప్ ఎం వర్మ సినిమాటోగ్రఫీ రంగురంగుల విజువల్స్‌తో ఆకట్టుకుంటోంది. లియోన్ జేమ్స్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ వినోదాన్ని మరింత ఎలివేట్ చేస్తోంది. రోహన్ ఈ సినిమాకు ఎడిటర్‌గా, రాజేష్ పెంటకోట ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.నారా రోహిత్ ఈ మధ్య గ్యాప్ ఇచ్చినప్పటికీ మంచి కంటెంట్ తోనే ఆడియెన్స్ ముందుకు వస్తున్నట్లు తెలుస్తోంది. ఇంతకుముందు అతను మంచి సందేశాత్మక సినిమాలు కూడా చేశారు. ఇప్పుడు మరో విభిన్నమైన కథతో ఎట్రాక్ట్ చేసేందుకు రెడీ అయ్యాడు. మరి సుందరకాండ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ ను క్రియేట్ చేస్తుందో చూడాలి.

## హరీష్ శంకర్‌తో మెగాస్టార్.. మ్యాటర్ ఏంటంటే..



కమర్షియల్ డైరెక్టర్ హరీష్ శంకర్ మిస్టర్ బచ్చన్ సినిమా విడుదలకు ముందు చాలా కాన్ఫిడెంట్ గానే కనిపించాడు. కానీ ఆ సినిమా ఊహించని ఫలితాన్ని ఇచ్చింది. ఈ సినిమా ఇంపాక్ట్ అయితే అతని కెరియర్ మీద పెద్దగా పడకపోవచ్చనే మాట వినిపిస్తోంది. ఇప్పుడు పవన్ కళ్యాణ్ తో చేయబోయే ఉస్తాద్ భగత్ సింగ్ పూర్తి చేయడానికి హరీష్ శంకర్ ప్లాన్ చేసుకుంటున్నారు. అది మినిమమ్ హిట్టయినా లైన్ లోకి వచ్చినట్లే పవన్ కళ్యాణ్ డేట్స్ కోసం హరీష్ వెయిట్ చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ మొదటిగా ఓజీ, హరిహర వీరమల్లు సినిమాల షూటింగ్స్ కంప్లీట్ అయ్యాక ఉస్తాద్ భగత్ సింగ్ స్టార్ట్ అయ్యే అవకాశం ఉందంట. ఇదిలా ఉంటే హరీష్ శంకర్ మెగాస్టార్ చిరంజీవితో మూవీ చేస్తారనే మాట చాలా కాలంగా వినిపిస్తోంది. మిస్టర్ బచ్చన్ మూవీ ప్రమోషన్స్ లో కూడా హరీష్ శంకర్ ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు.అయితే మెగాస్టార్ తో సినిమా ఎప్పుడు ప్రారంభం అవుతుందనేది బాస్ చేతిలోనే ఉందని హరీష్ శంకర్ అన్నారు. ఇదిలా ఉంటే హరీష్ శంకర్ దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి షూట్ సారధి స్టూడియోలో జరిగిందంట. అయితే ఇది ఒక యాడ్ షూట్ అని తెలుస్తోంది. ఈ యాడ్ కి హరీష్ శంకర్ డైరెక్షన్ చేసినట్లు తెలుస్తోంది.అయితే మెగాస్టార్ చిరంజీవి చాలా కాలంగా కమర్షియల్ యాడ్స్ చేయడం లేదు. మరి ఇప్పుడు చేస్తున్నది కమర్షియల్ యాడా, లేదంటే ఏదైనా సోషల్ అవేర్ నెస్ కోసం చేస్తోన్న యాడ్ షూటా అనేది తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ట మల్లిడి దర్శకత్వంలో విశ్వంభర మూవీ చేస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది.2025 సంక్రాంతికి విశ్వంభర మూవీ థియేటర్స్ లోకి రానుంది. దీని తర్వాత మోహన్ రాజా దర్శకత్వంలో చిరంజీవి ఒక సినిమా చేయనున్నారు. సుస్మిత కొణెదల ఈ చిత్రాన్ని నిర్మించబోతోందని తెలుస్తోంది. బీవీఎస్ రవి ఈ సినిమాకి కథ అందిస్తున్నారంట. త్వరలో ఈ చిత్రానికి సంబందించిన అఫీషియల్ ప్రకటన వచ్చే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది.ఈ సినిమా కూడా కంప్లీట్ అయ్యాక అప్పటి సిచువేషన్ బట్టి హరీష్ శంకర్ దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి మూవీ చేసే అవకాశం ఉండొచ్చనే ప్రచారం నడుస్తోంది. ఈ లోపు హరీష్ శంకర్ కూడా పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాన్ని పూర్తి చేసే ఛాన్స్ ఉంటుంది.

రాయల్ స్పోర్ట్స్

## గోల్డ్ మెడల్‌తో సత్కారం.. నా పోరాటం ఇప్పుడే మొదలైంది




పారిస్ ఒలింపిక్స్‌లో భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు కొద్దిలో పతకం చేజారింది. రెజ్లింగ్ 50 కేజీల విభాగంలో ఫైనల్‌కు ముందు అనర్హతకు గురైన సంగతి తెలిసిందే.కేవలం 100 గ్రాముల బరువు అదనంగా ఉందంటూ అంతర్జాతీయ రెజ్లింగ్ అసోసియేషన్ అనర్హత వేటు వేసింది. కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ లోనూ చుక్కెదురైంది. తీవ్ర మనో వేదనతో పారిస్ నుంచి భారత్‌కు చేరుకున్న వినేశ్‌కు అద్భుత స్వాగతం లభించింది. ఆమె స్వగ్రామం హరియాణాలోని బలాలిలోనూ గ్రాండ్ వెల్‌కమ్ దక్కింది. తాజాగా ఆమె పుట్టిన రోజు సందర్భంగా బలాలి గ్రామ పెద్దలు విభిన్నంగా సత్కరించారు. ఆమెను బంగారు పతక విజేతగానే భావిస్తామని ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వినేశ్ ఫొగాట్‌ను గోల్డ్ మెడల్‌తో ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

వీడ్కోలు నిర్ణయం వెనక్కేనా?

ఒలింపిక్స్‌లో పతకం చేజారడంతో రెజ్లింగ్‌కు వినేశ్ ఫొగాట్ రిటైర్‌మెంట్ ప్రకటించేసింది.అయితే, ఆమె నిర్ణయాన్ని వెనక్కి తీసుకొనేలా చేస్తామని ఇప్పటికే మహవీర్ ఫొగాట్ వెల్లడించారు. తాజాగా బలాలి పెద్దలు చేసిన సత్కార కార్యక్రమంలో వినేశ్ మాట్లాడుతూ.. "నా పోరాటం ముగియలేదు. భారత అమ్మాయిల కోసం ఇప్పుడే నా పోరాటం మొదలైంది. పారిస్ ఒలింపిక్స్ ఫైనల్‌లో ఆడలేకపోయినప్పుడు చాలా బాధపడ్డా. నేనెంతో దురదృష్టవంతురాలిని అని భావించా. కానీ, స్వదేశంలో వచ్చిన మద్దతు చూశాక తాను ఎంతో అదృష్టవంతురాలినని అనిపించింది. నాకు ఇచ్చిన ఈ మెడల్ కంటే మరేదీ గొప్ప గౌరవం కాబోదు" అని వినేశ్ తెలిపింది.

## రోహిత్ వేలంలోకి వస్తే.. దక్కించుకుంటామని గట్టిగా చెప్పలేను: సంజయ్ బంగర్



గత ఐపీఎల్ సీజన్ సమయంలో రోహిత్ శర్మను ముంబయి కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించిన సంగతి తెలిసిందే. దీంతో అతడు వేరే ఫ్రాంచైజీకి వెళ్లిపోతాడనే కథనాలూ వచ్చాయి.రైట్ టు మ్యాచ్ నిబంధన కింద రోహిత్‌ను చెన్నై సూపర్ కింగ్స్ తీసుకొని సారథ్య బాధ్యతలు అప్పగిస్తుందని సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అదేవిధంగా ముంబయి మళ్లీ రోహిత్‌ను కెప్టెన్ చేస్తుందనే ఊహాగానాలూ వచ్చాయి. తాజాగా ఇప్పుడు మరో వార్త హల్‌చల్ చేస్తోంది. రోహిత్ వచ్చే మెగా వేలంలో తన పేరును నమోదు చేసుకుంటాడని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దీనినే పంజాబ్ కింగ్స్ డైరెక్టర్ సంజయ్ బంగర్ ఎదుట ఓ పాడ్‌కాస్టర్ ఉంచాడు. పంజాబ్ దక్కించుకుంటుందా? అనే ప్రశ్నకు బంగర్ సమాధానం ఇచ్చాడు."రోహిత్ మెగా వేలంలోకి వస్తే రికార్డులు సృష్టిస్తాడు. అత్యధిక ధరను సొంతం చేసుకుంటాడు. అయితే, అతడిని పంజాబ్ దక్కించుకుంటుందా? లేదా? అనేది పర్సులో సొమ్మును బట్టే తేలుతుంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని బట్టి అతడిని సొంతం చేసుకోవడం మాకు చాలా కష్టమే" అని సంజయ్ బంగర్ వ్యాఖ్యానించాడు.

**కోహ్లీ ఇంకొంతకాలం..**

విరాట్ కోహ్లీ మరికొంతకాలం టెస్టు కెప్టెన్‌గా కొనసాగితే బాగుండేదని సంజయ్ బంగర్ అభిప్రాయపడ్డాడు. సారథ్య బాధ్యతలు వ్యక్తిత ప్రదర్శన మీద ప్రభావం చూపిస్తుందని అంగీకరిస్తానని.. కానీ, కోహ్లీ వద్ద ఆ సత్తా ఉందని పేర్కొన్నాడు. "భారత జట్టుకు కెప్టెన్సీ అంటే 24/7 జాబ్. మైదానంలో, ఆవల ఎన్నో బాధ్యతలు ఉంటాయి. సహచరుల వ్యక్తిగత ప్రదర్శనలు, సెలక్షన్, జట్టు విజయాలు గమనిస్తూ ఉండాలి. కోహ్లీ కెప్టెన్సీని వదిలేసి ఇప్పుడు తన గేమ్‌పై దృష్టిపెట్టాడు. అయితే, నేను వ్యక్తిగతంగా భావించే అంశం మరొకటి ఉంది. మరికొంతకాలం టెస్టు కెప్టెన్‌గానైనా కొనసాగితే బాగుండేది. 2014–19 మధ్య కోహ్లీ డబుల్ సెంచరీలు చేయడంలో ఇబ్బంది పడ్డాడు. ఆ సమయంలో నాతో చర్చించాడు. అప్పట్నుంచి అలవోకగా ద్విశతకాలు బాదేశాడు. ఒకే ఏడాదిలో నాలుగైదు కొట్టిన సందర్భాలూ ఉన్నాయి" అని బంగర్ వెల్లడించాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com